17 వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

03 శనివారం, ఆగస్టు 2024 పేజీలు: 08

# సమస్యలను పరిష్కరించేందుకు కృషి

## ఎస్పీ హర్షవర్ధన్ రాజు




కడప క్రైమ్, మేజర్‌న్యూస్: సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎస్పీ పి.హర్షవర్ధన్ రాజు స్పష్టం చేశారు. జిల్లాలోని ఏ.ఆర్ సిబ్బంది సంక్షేమంపై జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం లోని 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏ.ఆర్ సిబ్బందికి దర్బార్ పెరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి ఏ.ఆర్ సిబ్బంది సంక్షేమానికి తక్షణమే పలు చర్యలు తీసుకోవాలని ఏ.ఆర్ అదనపు ఎస్.పి శ్రీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావును ఆదేశించారు. గార్డు రూములో మరింత మెరుగైన వసతులు కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ.ఆర్ సిబ్బంది పిల్లలకు భవిష్యత్తుకు దోహదపడేలా ఉన్నత విద్యావకాశాలపై విద్యా రంగంలో నిపుణులతో కౌన్సిలింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బయటి ప్రాంతాల్లో బందోబస్తు విధులకు వెళ్లే సిబ్బందికి భోజన వసతికి ఎలాంటి 7లో

# రాజోలు నుండి కేసీ కెనాలుకు నీటిని విడుదల

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



రాజోలు నుంచి కె.సి.కెనాల్‌కు 500 క్యూసెక్కుల నీటిని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కళ రాజోలు ఆనకట్ట నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు కృషి చేస్తామన్నారు. 92,000 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణానికి సాగునీటిని అందించే ప్రాజెక్టు రాజోలు నిలుస్తుందన్నారు. 9980 ఎకరాల భూసేకరణ జరపాలన్నారు. 1380 కోట్లతో టెండర్లు పూర్తి అయ్యాయని, రాజోలి ఆనకట్ట కేసీ కెనాల్ కింద 51, 268 ఎకరాలకు సాగునీరు అందిస్తుందన్నారు. టెండర్ పేరు చెప్పి వైసిపి ప్రభుత్వం నాయకులు ఇసుక అమ్ముకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేగా కేసీ కాలువకు నీరు వదలడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జపాన్ నుండి నిధులు తీసుకొని వచ్చే కేసి కాలువను ఆధునికరించిన వ్యక్తి చంద్రబాబు నిలుస్తారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, జగన్‌లు కేవలం శిలాఫలకాలకే పరిమితమైయ్యారన్నారు. రైతులకు రాజోలు ఆనకట్ట నిర్మించి ఇవ్వడమే ఆశయని పేర్కొన్నారు. అలగనూరు రిజర్వాయర్‌ను సైతం పునరుద్ధరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి బాబు, ధనపాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి పనితీరుపై మంత్రి అసంతృప్తి

**ఆసుపత్రి భవన నిర్మాణాల్లో నాసిరకం పనులు**

**ఆసుపత్రి అపరిశుభ్రతపై సూపరిండెంట్ పై ఆగ్రహం**

**క్యాజువాలిటీ వార్డును పాత భవనంలో ఏర్పాటు చేయాలని వినతి**

**మంత్రికి గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు కప్పిపుచ్చి మంచిని వివరించే ప్రయత్నం చేసిన కొంతమంది వైద్యులు**

**ఆరు నెలల్లో ఆసుపత్రికి మహర్దశ**



రాయచోటి, మేజర్న్యూస్ : రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం నాడు రాయచోటి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కలియ తిరిగి ఆసుపత్రి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అరకొర వసతులతో హడావిడిగా ఆసుపత్రిని ప్రారంభించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాల్లో కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేయడంపై ఆయన ఆగ్రహించారు. మంత్రికి గత ప్రభుత్వం చేసిన పొరపాట్లను కొంత మంది వైద్యులు కప్పిపుచ్చి మంచిని వివరించే ప్రయత్నం చేశారు. అందుకు సీనియర్ సివిల్ సర్జన్ స్పెషలిస్టు డాక్టర్ లక్ష్మీ పసాద్ ఆసుపత్రిలో జరుగుతున్న ఇబ్బందులను, చేయాల్సిన అభివృద్ధి పనుల పై మంత్రికి చెప్పే ప్రయత్నం చేయగా కొంత మంది డాక్టర్లు దాట వేసే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ మంత్రి ఆసుపత్రిలో జరుగుతున్న విషయాలు, ఇబ్బందులను పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎవ్వరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు తెలుగు దేశం హయాంలో జరగవని ఆసుపత్రి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రి ఆవరణంలో అపరిశుభ్రతను మంత్రి చూపి సూపరింటిండెంట్ డాక్టర్ డెవిడ్ సుకుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిసరాలు ఈ విధంగా ఉంటే జబ్బులు రావా అని ప్రశ్నించారు. అనంతరం ఆసుపత్రి లోని వార్డులను, ఆపరేషన్ థియేటర్‌ను, వైద్య పరికరాలను పరిశీలించారు. ఆసుపత్రికి ఏమి కావాలో నివేదిక రూపంలో ఇవ్వాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి 7లో

# గెలిచినప్పటి నుంచి ఇదే తంతు

**అరికట్టలేకపోతున్న అధికారులు - అనుమానితుల పై చర్యలు కూడా లేవని కూటమి నాయకుల ఆందోళన - చేతకాని పనులు ఎందుకు అంటున్నా కార్యకర్తలు**







అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో ఫ్లెక్సీ రాజకీయం కలకలం రేపుతుంది. ఎన్నికల సమయంలో పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏసుకొని రాజకీయం చేపట్టిన పార్టీలు ఇప్పుడు ఎన్నికలు అయ్యాక ఇతర పార్టీల నాయకుల ఫ్లెక్సీలు చింపుతో అల్ప సంతోషం పొందుతున్నారు. ఇందులో విచిత్రం ఏమిటంటే ఎక్కడైనా అధికారంలో ఉన్నవారు ప్రతిపక్ష పార్టీల ఫ్లెక్సీలు చింపే అవకాశం ఉంది. కానీ పెనగలూరులో ఇందుకు విరుద్ధంగా కూటమి నాయకుల ఫ్లెక్సీలను అగంతకుల పేరుతో చించి వేస్తుండడంతో అధికార పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా గెలిచిన రోజు నుండి ఇప్పటికీ పెనగలూరు మండలంలోని అనేక ప్రాంతాలలో అనేకమార్లు ఫ్లెక్సీలను ధ్వంసం చేశారు. అయితే ఫ్లెక్సీలను ధ్వంసం చేస్తున్న విషయంలో అధికార పార్టీ నాయకులు కొందరు పై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసిన మరి పోలీస్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓబిలి క్రాస్ లో అయితే ఇప్పటికే రోడ్ మీద ఏర్పాటు చసిన ఫ్లెక్సీలను మూడుసార్లు చించేసిన చర్యలు లేవంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. అలాగే మండలంలో ఇతర ప్రాంతాలలో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. అధికార పార్టీ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ప్రతిపక్ష నాయకులు లేక ఇతర నాయకులు తెలియదు కానీ అధికార పార్టీ ఫ్లెక్సీలను మాత్రం ధ్వంసం చేస్తున్నారు.

4 లో

# అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణ

**సీనియర్ జర్నలిస్టు ఫిర్యాదుపై స్పందించిన కడప డీఐజీ**

**అన్నమయ్య జిల్లా రిజిస్ట్రారుకు మెమో**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఏపీఐఐసీ జోనల్ అధికారులు ఇండస్ట్రియల్ ఎస్టేట్ పేరిట రాజంపేట మండలంలోని బోయినపల్లె వద్దనున్న ప్రభుత్వ భూములను అక్రమార్కులకు కట్టబెడుతున్నారని సోషల్ మీడియా వేదికగా పోరాడుతున్న సీనియర్ జర్నలిస్టు ఆకేపాటి శివశంకర్ రెడ్డి ఫిర్యాదుపై రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్స్ విభాగం కడప డీఐజీ స్పందించారు. తగిన చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా రిజిస్ట్రారుకు మెమో పంపారు. ఆ దిశగా జిల్లా రిజిస్ట్రారు చర్యలు తీసుకోవడానికి సమాయత్తం అవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే మన్నూరు రెవెన్యూ గ్రామంలో బోయినపల్లె వద్దనున్న కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయి. వాటిలో ఎక్కువ శాతం పొజీషన్ సర్టిఫికెట్ల పేరిట ఏపీఐఐసీ అధికారులు అక్రమార్కులకు కట్టబెట్టినవే ఉన్నాయంటున్న శివశంకర్ రెడ్డి అలాంటి కొన్నింటిపై డీఐజీకి ఇ-మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. తాళ్లపాక రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబరు 1076/10కు సంబంధించి 1.35 ఎకరాల క్రయవిక్రయాల డాక్యుమెంట్లు 200/2010, 2828/2011, 586/2018, 1717/2019 చట్టబద్ధంగా లేవని అందులో పేర్కొన్నారు. అలాగే మన్నూరు రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 47/2కు సంబంధించి 2.35 ఎకరాల క్రయవిక్రయాల డాక్యుమెంటు 201/2010 పైనా ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా 2023లో రిజిష్టర్ అయినట్లు చెబుతున్న 53వ సర్వే నెంబరుకు 4లో

# తల్లి పాలతో రోగనిరోధక శక్తి



బద్వేలు మేజర్ న్యూస్ బిడ్డకు పాలు ఇవ్వడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తొట్టి గారి పల్లె వైద్య అధికారి డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని శుక్రవారం తొట్టిగారి పల్లె తిరువెంగళపురంలో తల్లిపాల వారోత్సవాలు శుభ్రతపై కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ పిల్లలకు డబ్బా పాలు అలవాటు చేయకూడద న్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు దోమలను నివారించడం వలన మలేరియా డెంగ్యూ వ్యాధులకు దూరం కావచ్చు అన్నారు. వాతావరణంలో మార్పు రావడం వలన ప్రతి ఒక్కరూ కాచి వడపోసిన నీటిని తాగాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ, దోమల నివారణ ఇంటింటి సర్వేలను నిర్వహిస్తున్నామన్నారు. నీరు నిల్వ ఉన్న చోట్ల అప్టేట్‌ను చల్లించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి, సూపర్వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్లు జనార్దన్‌రావు, మహమ్మద్ ఖాసిం, శ్రీరాములయ్య పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపకం విజయవంతం




రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా 1వ తేదీన ఒకేసారి పెన్షన్ల న్నిటిని చేయడంలో పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం సరైన నిర్ణయంతో ముందుకు సాగుతుందని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి పేర్కొన్నారు. రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఆర్‌పురం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలల్లో ఒక్కొక్కటి అంచెలం చెలుగా ఏర్పాటు చేయడంలో ఆయన శైలిని విజయవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ఐదు మండలాల లో పూర్తిస్థాయిలో అభివృద్ధికి బాటలు వేసే రోజులు ముందు ఉన్నాయని వైసీపీ ప్రభుత్వంలో ఉత్తిత్తి జీవోలు చూపించి ప్రజలను దగా చేయడంలో వారికి మించినవారు లేరని అయితే తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు చెప్పింది చేస్తారని ఆయన నిరూపిస్తున్నారని రూపానంద రెడ్డి అన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులు ఆరవ శ్రీధర్, రాష్ట్ర తెలుగు యువత నాయ కులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, మంగంపేట అధినేత తల్లెం రమణారెడ్డి ఎన్ఎస్ఆర్, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, రమణ రాజు పాల్గొన్నారు.

# డబ్బాపాలు వద్దు - తల్లిపాలు ముద్దు



వేముల మేజర్ న్యూస్: డబ్బాపాలు వద్దు - తల్లిపాలు ముద్దు అని అంగన్వాడి సూపర్వైజర్ హసీనా పేర్కొన్నారు. అమృత తుల్యమైన తల్లిపాల విశిష్ట తను వివరిస్తూ మండలం పరిధిలోని స్థానిక వేముల ఒకటో నెంబర్ అంగన్వాడీ నందు తల్లిపాల వారోత్సవాలను అంగ న్వాడి సూపర్వైజర్ హసీనా నిర్వహించారు. వేములలో "తల్లిపాలు" వారోత్స వాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ జన్మించిన మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలని, మొదటి ఆరునెలలు తల్లిపాలు శ్రేష్ట మన్నారు. మీ బిడ్డను తీవ్రమైన వ్యాధులు, ఇన్ఫెక్షన్ నుండి రక్షించి బిడ్డకు రోగనిరోధకశక్తి పెంపొం దిస్తుందన్నారు."తల్లిపాలు తల్లి-బిడ్డ మధ్య భావోద్వేగ బంధాన్ని" పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు.తల్లిపాలు ప్రతి బిడ్డకు ఎంతో అవసరం అని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ హసీన, అంగన్వాడి టీచర్లు,ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

# చియ్యవరంలో తల్లిపాల వారోత్సవాలు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగం గా చియ్యవరం సెక్టార్లు తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతను గురించి, బిడ్డను ప్రసవించిన సందర్భంలో పాటించవలసిన ప్రాముఖ్యతను గురించి బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం ఈనెల ఒకటి నుండి 7వ తేదీ వరకు ఆయా అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్నారని వాటిని పూర్తిస్థాయిలో బాలింతలు గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సెక్టారు సూపర్వైజర్లు యశోద, అంగనవాడి కార్యకర్తలు ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



తొండూరు మేజర్ న్యూస్ భారత దేశ జాతీయ పతాక త్రివర్ణ జెండాకు రూప కల్పన చేసిన పింగళి వెంకయ్య శుక్రవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశమంతా జాతీయ జెండా స్వాతంత్ర్య దినోత్సవం, గణ తంత్ర దినోత్సవం తివర్ణ జెండాను 78 సంవత్సరాల నుంచి ఎగుర వేయడం ఆనవాయితీ వస్తుంది. 1947వ సంవత్సరం జూలై 22 వతేదిన నిర్వహించిన రాజ్యసభలో కాసయం, తెలుపు, ఆకుపచ్చ రంగుల మధ్య అశోక చక్రంతో రూపొదించిన జెండాను భారతదేశ జెండాగా ఆమోదించారు. జెండా రూపొందించిన పింగళి వెంకయ్య తెలుగు వారు కావడం తెలుగు జాతి గర్వకారణం ఆగష్టు 02 1876 జన్మించిన ఆయన స్వాతంత్ర్య సమర యోధుడిగా ఎన్నో ఘట్టాలను అధిరోహంచాడు. ఈయన జయంతి వేడుకల్లో ఆయను సమ్మరించుకున్నారు. ప్రపంచ పటంలో భారతదేశం ఉన్నంతకాలం పింగళి వెంకయ్య భారతదేశ జెండాపై ఆయన ముఖచిత్రం ఎప్పటికీ చరిత్రలో నిలిచి పోతుంది.

# రెడ్డి జాతిని అణగ తొక్కే ప్రయత్నం

## డిఎస్పి బదిలీల తీరుపై రెడ్డి కమ్యూనిటీ అసహనం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ రెడ్డి కమ్యూనిటీ డెవల ప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లా డుతూ తెలియజేయడం జరిగింది. ఒక రెడ్డికి కూడా డిఎస్‌పికి పోస్టిం గ్ ఇవ్వలేదు. 96 మంది డీఎస్పీ లను గురువారం(ఆగష్టు1) బదిలీ చేసి అందులో ఏ ఒక్కరికీ పోస్టింగ్ ఇవ్వక పోవడం విడ్డురం. ప్రభుత్వం భారీస్థాయిలో 96 మంది డీఎస్పీ లను బదిలీ చేసింది. వారిలో బదిలీ చేసిన 96 మంది జాబితాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన డీఎస్పీలు 15 మంది ఉన్నారు. కనీసం ఒక్కరికి కూడా, ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకపోవడం విభ్రాంతి కలిగిస్తోంది. అంటే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పోలీసు అధికారులను ఉద్దేశపూర్వకంగా వేధించాలన్నది ప్రభుత్వ పరిపాలన అనుగుణంగా చేసుకుందన్నది స్పష్టమవుతోంది. ఈ వైఖరిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తరపున ఖండిస్తున్నాము తెలిపారు

# గంజాయి నిర్మూలన దిశగా పోలీసుల అడుగులు



ప్రొద్దుటూరు (క్రైమ్): గత కొన్ని సంవత్సరాలుగా గంజాయి, గంజాయి ఉత్పత్తులు అధికమయ్యాయి. ఎన్నికల ముందు చంద్రబాబు గంజాయిని నిర్మూలిస్తామని చెప్పారు. ఆమేరకు ఇప్పుడు చర్యలు చేపట్టారు. కడప ఎస్. పి.ఆదేశానుసారం నార్కోటిక్స్ కంట్రోల్ సెల్ ఆధ్వర్యంలో ఎస్. ఐ.మల్లికార్జున రెడ్డి తమ సిబ్బందితో కలిసి ప్రొద్దు టూరు, పరిసర ప్రాంతాలలో శుక్రవారం ముమ్మరంగా గలింపుచర్యలు చేపట్టారు.

# బిసిజి టీకాపై అపోహాలు వద్దు

## - హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,టి.బి.పర్యవేక్షకులు ప్రభాకర్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : క్షయ వ్యాధి లేని సమాజం కొరకే పెద్దలకు బి.సి.జి టీకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ మరియు టి.బి.పర్యవేక్షకులు ప్రభాకర్ అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు మదనపల్లె అర్బన్ దొంతి వీధిలోని మక్కా మసీద్ నందు శుక్రవారం నమాజులో పెద్దల బి.సి.జి.టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకపై ప్రతీ సోమ, గురు వారాల్లో పెద్దలకు టి.బి.జబ్బు రాకుండా బి.సి.జి.టీకాలు ఆరోగ్య కేంద్రాల్లో వేస్తారని తెలిపారు.60 ఏళ్ళు పైబడిన వారు, షుగర్ వ్యాధి గ్రస్థులు, బీడీ, సిగరెట్ తాగువారు, టి.బీ.జబ్బు వచ్చి తగ్గిపోయి బాగైన వారు,టి.బి.రోగి కాంటాక్ట్స్,ఎత్తుకు తగ్గ బరువు 18 కంటే తక్కువ ఉన్న వారు పైతెలిపిన ఆరు వర్గాలవారు బి.సి.జి.టీకా తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో టి.బి.పర్య వేక్షకులు ప్రభాకర్, మక్కా మసీద్ ముతవల్లి,సెక్రెటరీ షఫీ పర్యవేక్షకులు మహి, ఏ.ఎన్.ఎమ్ లావణ్య, వనజ, రాధ, ఆశా కార్యకర్త గౌజియా తాజ్ పాల్గొన్నారు.

# పత్తిలో గులాబీ రంగు పువ్వును అరికడదాం : ఏఓ



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు మండల పరిధిలో ఉన్న పొన్న తోట గ్రామంలో రైతు బాల అం తయ్య సాగు చేసిన పత్తి పంటను ఏవో చంద్రశేఖర్ రెడ్డి వివిఏ భాష సందర్శించడం జరిగింది ఇప్పటికీ పంట వేసి 65 రోజుల అయినందువలన, వర్షాభావ పరిస్థితుల వలన రసం పీల్చే పురుగుల ఉధృతి గమనించడం జరిగింది పచ్చ దోమ తెల్ల దోమ మరియు తామర పురుగుల నివారణకు పసుపచ్చని జిగురు పల్లాలను పొలంలో ఏర్పాటు చేయడం జరిగింది గులాబీ రంగు పురుగు ఆశించకుండా పక్షి స్తావరాలను, లింగాఆకర్షగా బుట్టలను ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో ఉన్నపేట సచివాలయం అగ్రికల్చర్ సిబ్బంది ఉన్న తోట రైతులు పాల్గొన్నారు.

# హిందీ ప్రమాణ పత్రాలు అందజేత



పుల్లంపేట, మేజర్ న్యూస్ మండల పరిధిలోని కృష్ణంపల్లి ప్రాథమిక పాఠశాల నందు హిందీ "మధ్యమ పరీక్ష" ఉత్తీర్ణైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సివి రమణమూర్తి ఉత్తీర్ణత ప్రమాణ పత్రాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండే హిందీ భాషను బోధించడమే కాకుండా ప్రచార సభ పరీక్షలను కూడా రాయిస్తున్నట్లు తెలిపారు. తద్వారా భవిష్యత్తులో విద్యార్థులు ఉపాధి రంగంలో అవకాశాలు కలిగి ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణంపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు విశ్వనాథ్, టీ.కమ్మపల్లి హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ పాల్గొన్నారు.

# వైభవంగా దేవసేన వల్లి సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం



పుల్లంపేట మేజర్ న్యూస్: ఆడి కృతిక సందర్భంగా పుల్లంపేటలోని స్థానిక శివాలయం శివాలయంలో వెలసి ఉన్న శ్రీ దేవసేన వల్లి సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవసేనవల్లి సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి పంచామృత అభిషే కాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ దేవసేన వల్లి సమేత సుబ్రహ్మణ్య స్వామివారికి కళ్యాణం నిర్వహించి ముత్తయిదువులకు, భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు.

# విద్యుత్ షాక్‌తో మృతి



పుల్లంపేట మేజర్ న్యూస్: లేక లేక గలిగిన సంతానం.. అపురూపంగా అల్లారుముద్దుగా పెంచుకున్నారా దంపతులు. కానీ విధి వారి వైపు చిన్న చూపు చూసింది. విద్యుత్ ప్రమాదం మృత్యురూపంలో ఆ బాలుడిని కబళించి ఆ కుటుంబానికి తీరని శోకం మిగిల్చింది. వివరాల్లోకెళ్తే పుల్లంపేట మండలం దలవాయిపల్లి హరిజనవాడగ్రామానికి చెందిన జాన్‌వెస్లీ (3) ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్కు గురై మరణించాడు. దలవాయి పల్లె హరిజనవాడ గ్రామానికి చెందిన రాజబోయిన సెల్వకుమార్ బిందుప్రియ దంపతులు నిరుపేద కుటుంబానికి చెందినవారు. జీవనోపాధి నిమిత్తం సెల్వ కుమార్ కువైట్ దేశానికి వెళ్లి అక్కడ కాలం కలిసి రాక కరోనా సమయంలో తిరిగి ఇంటికి చేరుకున్నాడు. ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఐదు సంవత్సరాలుగా వీరికి సంతానం లేదు. అయిదేళ్లకు జాన్ వెస్లీ జన్మించాడు. బాలుడు నడుస్తూ బాత్రూంలోకి వెళ్ళగా బాత్రూం గోడలకు విద్యుత్ ప్రసారం కావడంతో విద్యుత్‌షాక్‌తో అక్కడికక్కడే ప్రాణాలకు విడిచాడు. ఇది చూసి తల్లిదండ్రులు తమ గారాలపట్టి తమ ముందే ప్రాణాలు విడవడంతో గుండెలు పగిలేలా రోదించారు. విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు దొంతు శివయ్య బాధితులను పరా మర్శించారు. ఈ సందర్భంగా గొంతు శివయ్య మాట్లాడుతూ నిరుపేద దంప తులకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మదనపల్లె డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి.కొండయ్య నాయుడు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసరుగా డి.కొండయ్య నాయుడు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది డియస్పిని కలుసుకొని శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం మదన పల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా డియస్పి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తా మన్నారు. ప్రశాంతతకు నిలయంగా ఉన్న మదనపల్లి పేరుకు భంగం కలగకుండా చూస్తామన్నారు. నేరాల నియంత్రణకు అందరితో సమన్వయం చేసుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, రామకృష్ణ ఆచారి, నాగూర్ వలి, షంషీర్, జెసిబి వేణు, మాకినేని వేణుగోపాల్, విద్యా సాగర్, మంజు, ఎస్టియు నాయకులు ఆర్.వి.రమణ పాల్గొన్నారు.

# రెవెన్యూ భూ బాధితుల సదస్సును విజయవంతం చేద్దాం

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ



గుర్రంకొండ,మేజర్ న్యూస్ : గత కొద్ది రోజుల క్రితం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు కాలిపోయి నష్టపోయిన భూ బాధితులకు న్యాయం చేయాలని పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి, పుంగనూరు నియో జక వర్గాలలో దాదాపు 5 సంవత్సరాలుగా పెండింగులో భూసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 4న ఆదివారం మదనపల్లిలో తలపెట్టిన రెవెన్యూ భూ బాధితుల సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి యం.సాంబశివ కోరారు. శుక్రవారం గుర్రం కొండ మండలం నడిమికండ్రిక పంచాయతీ ప్యారంపల్లిలో భూ సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామస్తులతో మాట్లాడి సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం భూములను సాంబశివ పరశీలన చేశారు. చిత్తూరుకు చెందిన భూ స్వామి నడిమికండ్రిక పంచాయతీ ప్యారంపల్లి చుట్టు ప్రక్కల దాదాపు 300 ఎకరాలకు పైబడి రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి పండ్ల తోటలను సాగు చేస్తూన్నారని, కొంతమంది రైతులు భూములు అమ్మమని చెప్పిన వినకుండా ధన బలం, రాజకీయ పలుకుబడితో గ్రామస్తులపై దౌర్జన్యం చేసి రైతుల భూములకు దారిలేకుండా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బాధితులకు అండగా ఉండి సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. 4వ తేదీన ఆదివారం మదనపల్లి రాజ్ భవన్ ఫంక్షన్ హాల్లో జరిగే భూ బాదితుల సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మురళి, రైతులు బి.వెంకట రమణ, విజయ్ భాస్కర్, ఓదేటి రమణ, దాసరి జనార్ధన్ పాల్గొన్నారు.

# చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను జయప్రదం చేయండి

## - ఆలయ కమిటీ సభ్యులు పిలుపు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదన పల్లి పట్టణం, నీరుగట్టువారి పల్లెలో వెలసిన తొగట వీరక్షత్రియుల ఆరాధ్యదైవం శ్రీచౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను ఈనెల 4వ తేదీ (ఆదివారం) అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పురాణం చంద్రశేఖర్, కార్యదర్శి బండి పవన్‌కుమార్, కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది అమ్మవారి జయంతి ఉత్సవాలకు ప్రతిష్టాత్మకమైన ఏర్పాట్లు చేశామన్నారు. జయంతి వేడుకలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ, 3 గంటల నుండి అమ్మవారి ఊరేగింపు నిర్వ హించ నున్నట్లు వారు తెలిపారు. రక్తదాన శిబిరం ఉదయం 9 నుండి 4 గంటల వరకు, ఉచిత వైద్యశిబిరం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. తొగటవీర క్షత్రియకుల బాంధవులు, పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి జయంతి వేడుకలకు హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆగస్టు ఒకటవ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్టు మదనపల్లి పరిధిలో ప్రతి అంగన్వాడి సెంటర్ నందు జరుపుచున్నామని సిడిపిఓ సుజాత తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం బ్లాక్ లెవల్, ప్రాజెక్టు లెవెల్ తల్లిపాల వారోత్సవాలు, అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు,గర్భవతులు, బాలింతలకు నిర్వహించడం జరిగింది. స్థానిక ప్రాజెక్ట్ ఆఫీసులో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిధిగా హాజరై పోస్టర్లు ఆవిష్కరించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి ఎమ్మెల్యే మంచి సందేశాన్ని అందించారు. ఇందులో భాగంగా మెడికల్ ఆఫీసర్ తల్లిపాల గురించి తల్లులకి సమగ్రంగా వివరించారు. సిడిపిఓ సుజాత మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని, ముర్రుపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లలకి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, ఏడో నెలలో తల్లిపాలతోపాటు అనుబంధ ఆహారాన్ని ఇవ్వాలన్నారు. అనంతరం ఆరునెలలు వయసు పూర్త యిన పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా జరిగింది. గర్భవతులకి శ్రీమంతాలు నిర్వహించారు. ఐసిడిఎస్ హెల్త్ డిపార్ట్మెంట్ సమన్వయంతో కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# శరీర ధృఢత్వానికి క్రీడలు అవసరం

## సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్



కడప అర్బన్ మేజర్ న్యూస్: శరీర ధృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని దానికోసం క్రీడలను ప్రోత్సహిస్తామని, క్రీడాకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని సయ్యద్ జువెలర్స్ అధినేత, ప్రముఖ సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీన్ అన్నారు గురువారం ధోని ట్రోఫీ 2024 షెడ్యూల్ లాంచ్ ఈవెం ట్లో సలావుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ క్రికెటర్ ధోనీ భారత దేశ క్రికెట్ అభివృద్ధిలో ఎంతగానో ఉపయోగపడ్డారని తెలిపారు. యువ క్రీడాకారులకు సూచనలు, సలహాలు ఇవ్వడంలో ఇప్పుడు ముందున్నారని గుర్తు చేశారు. ఆయన క్రికెట్ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. కేకేఆర్ అధ్యక్షుడు తారిక్ అలీ ఎంతో మంది క్రీడాకారులకు అవకాశాలు ఇచ్చారన్నారు. క్రీడలు యువకులుకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు అనంతరం కే కే ఆర్ అధ్యక్షుడు తారిక్ అలీ మాట్లాడుతూ ధోని గొప్ప క్రీడాకారునిగా ఎదగ టానికి అన్ని మంచి లక్షణాలు ఉన్నాయి కాబట్టే ఆయన పెద్ద స్థాయి క్రికెట్ ఆడారని చెప్పారు,అలాగే ధోని ట్రోఫీ 2024 ఆగస్టు 03 నుండి కడప నగరంలో 4 జట్లు పాల్గొంటాయని తెలిపారు. అనంతరం సయ్యద్ సలఉద్దీన్ పోస్టర్‌లాంచ్ చేశారు ఈ కార్యక్రమంలో తాజ్, బాలాజీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# యస్.సి వర్గీకరణ వలన న్యాయం గెలిచింది



బద్వేల్ మేజర్ న్యూస్ : రిజర్వేషన్ల వర్గీకరణకై గత మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన ఉద్యమం ఫలితంగా నిన్నటి రోజున భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించడం సమంజసం అని ఏడుగురితో కూడిన అత్యున్నత ధర్మాసనం తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఆగష్టు 2,శుక్రవారం బద్వేలు పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ "న్యాయం గెలిచింది" అంటూ నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు,ఉపముఖ్య మంత్రి పవన్కల్యాణ్,యస్.సి వర్గీకరణ సాధన వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యం.ఆర్.పి.యస్ జిల్లా కో కన్వీనర్ ప్రసాద్ మాట్లా డుతూ ఆలస్యమైన న్యాయం గెలిచిందని, రాజ్యాంగ స్ఫూర్తి, అంబేద్కర్ గారి ఆశయ స్ఫూర్తికి న్యాయస్థానం తీర్పు నిదర్శనమని వారు అన్నారు కార్యక్రమంలో వేణుగోపాల్ టి.డి.పి బి.సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, యంఆర్.పి.యస్ నాయకులు రంగనాయకులు, గంగిపోగు నర్సింహ్ములు, గురయ్య, ప్రసాద్, చిన్నయ్య, టైలర్ శీను, సుబ్బరాయుడు, నాగార్జున, ఆవాజ్ కమిటి కార్యదర్శి రసూల్, బి.సి సంక్షేమ సంఘం నాయకులు యస్.యన్ సుబ్బరాయుడు, రాజగోపాల్, మణికంఠ, వెంకటరమణ, డి.బి.యఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యన్.చిన్నయ్య, బాలరాజు, దేవదాసు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవం



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు ప్రాజెక్టులోని మైలవరం సెక్టార్ లోని వేపరాల గ్రామంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమలంలో భాగంగా గర్భవతులకు బాలింతలకు తల్లిపాల యొక్క విశిష్టత. తల్లిపాల వలన చిన్నారుల్లో వ్యాధి నిరోధక అభివృద్ధి శక్తి పెంపు. గర్భవతులు తీసుకోవ లసిన ఆరోగ్య జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగిందని అంగన్వాడి వర్కర్లు లీలావతి, అమ్ములు, లక్ష్మిదేవి సరస్వతి, రాఘవమ్మ, తెలిపారు. గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహార విలువలను, ఆరోగ్య సూచనలను ఏఎన్ ఎం పరమేశ్వరి, సుమలత తెలియ జేశారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ సునీత, గర్భవతులు పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో బళ్లారి రాఘవ జయంతి



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందులలోని "ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల "లో "బళ్లారి రాఘవ జయంతి " కార్యక్రమం శుక్రవారం 02 ఆగస్టు జరిగింది. కార్య క్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్, ఇతర అధ్యాప కులు, విద్యార్థులు శ్రీ బళ్లారి రాఘవ చిత్ర పటానికి పుష్ప నివాళులు అర్పిం చారు. అనంతరం విద్యార్థులు శ్రీ బళ్లారి రాఘవ జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా కార్యక్రమంలో మాట్లాడారు. అసోసి యేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ మాట్లాడుతూ శ్రీ బళ్లారి రాఘవ తన సమయాన్ని, సంపదను నాటకరంగ పురోగతికి వెచ్చించిన త్యాగధనుడు. కళ.. సమాజంలో మార్పు కోసం ఉపయోగపడాలి అని అనుకునేవారు. అయన వృత్తి, ప్రవృత్తుల్లో ఉన్నతంగా రాణించాడు. రాఘవ సేవలకు గుర్తుగా అయన పేరుతో స్టాంపును విడుదల చేసారు అని అయన జీవిత చరిత్ర గురించి సవివరంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్, స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత, అధ్యాపకులు అరుణ, డాక్టర్ రాజేష్, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జాకిర్ బాషా, కె. సుబ్బా రెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే డాక్టర్ సుధ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ స్థానిక బ్లెస్స్ బ్రయాన్ అనాధా శ్రమంలో ఏర్పాటు చేసిన రంగ సముద్రం పంచాయతీ వైఎస్ ఆర్సిపి కార్యకర్తలు, నాయకుల సమావేశంలో బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రమంతా వైఎస్ఆర్సిపి ప్రభుత్వంపై వ్యతి రేక పవనాలు వీచినా తన ప్రత్యర్థి కూటమి అభ్యర్థి రంగసముద్రం పంచాయతీ గిరినగర్‌కు చెందిన వ్యక్తి అయినను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూడా ఈ పంచాయతీకి చెందిన వ్యక్తి అయినను వైయస్సార్‌సిపిపై నమ్మకం డిసి గోవింద్ రెడ్డి నాయకత్వంలో తమ కుటుంబంతోను, చిత్తా కుటుంబంతోను ఉన్న ప్రేమాభిమానాలతో దాదాపు 500 ఓట్ల మెజార్టీని తనకు అందించడం ఎప్పటికీ మర్చిపోను అని మీ అందరికీ ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలియజేశారు. రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రెండవసారి బద్వేల్ నియోజకవర్గం శాసన సభ్యు రాలుగా తిరిగి ఎన్ని కైన డాక్టర్ దాసరి సుధకు పంచాయతీ ప్రజల తరఫున అభినందనలు అంద జేస్తూ సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీలు మహబూబ్ పీరా, జల్లిచంద్రాయుడు, యువ నాయకులు చిత్తా గిరిప్రణీత్ రెడ్డి, చాపాటి సాయి నారాయణరెడ్డి, శివ, మురళి, తులసి సురేష్, గంగన్న, పంచాయతీ వార్డు మెంబర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎమ్మె ల్యే సుధని సన్మానించి అభినందనలు తెలియ జేశారు.

# గంజాయి విక్రేత అరెస్ట్

-రూ20వేల విలువైన గంజాయి స్వాధీనం
- ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగరం చిన్నచౌకు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయితను అరెస్టు చేసి అతని వద్ద నుంచి సుమారు రూ.20వేల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు స్టేషన్ ఇన్స్పెక్టర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియాకు చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి ఎస్పీ హర్ష వర్ధన్ రాజు పర్యవేక్షణలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్ ఆధ్వర్యంలో గంజాయి విక్రయాలపై విస్తృతంగా దాడులు నిర్వహించి చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేశారు.

# వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరిక



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పట్టణ శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండా రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు 8వ వార్డు రగుల శాంతి, 24వ షేక్ కమాల్ బాష,29వ వార్డు మోతుకూరి జయ లక్ష్మీ,, 40 వ రావుల కొల్లు అరుణ, రావులకొల్ల అరుణ, తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం రాత్రి నెహ్రూ రోడ్డులోని నంద్యాల వరదరాజుల రెడ్డి కార్యాలయంలో వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరిన ఎన్డీఏ కూటమి 164 సీట్లు సాధించడం రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతుండటం రాష్ట్రాన్ని అభివృ పార్టీయే అని అన్నారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్శితులై ప్రొద్దుటూరుకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌని వార్డునీయం అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర నాయకులు సి ఎం.సురేష్ నాయుడు, ముక్తియార్, మునిసిపల్ మాజీ చైర్మన్ ఆసం రఘు రామి రెడ్డి, ఇ.వి.సుధాకర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో త్రాగునీటి ప్లాంట్ మరమ్మత్తులు



కమలాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో త్రాగునీటి ప్లాంట్ చెడిపోవడంతో త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న పేషెంట్లు, స్థానిక శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి తమ సిబ్బంది ద్వారా త్రాగు నీటి ప్లాంట్ ను మరమ్మత్తులు చేసి త్రాగునీటి సమస్యను తీర్చారు, హాస్పిటల్లో ఉన్న పేషెంట్లు సిబ్బంది ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# డ్యాం తూముకు షట్టర్ బిగించాలి

## పుత్తాను కోరిన కొలుముల‌పల్లె ప్రజలు



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కొలుములు పల్లె పంచాయతీ గాలేరు నగరి సృజల స్రవంతి డ్యాములో అంతర్భాగమైన గురుగుంపుతాండ చిన్న డ్యాముకు తూముకు సంబంధించి సెటర్ బిగించాలని కొలుములపల్లి పంచాయతీ ప్రజలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డిని కోరారు. శుక్రవారం బిల్డప్ సమీపంలోని టిడిపి కార్యాలయంలో లింగారెడ్డి పల్లె, పడి గల పల్లె, దౌలత్ పురం , లక్కిరెడ్డిపల్లె, కృష్ణాపురం తదితర గ్రామాల ప్రజలు కలసి సమస్యను విన్నవించారు. రానున్నది వర్షాకాలం కావడంతో వర్షాలు అధికంగా కురిసిన డ్యాములోకి అధికంగా వరద నీరు చేరే అవకాశం ఉందని వారు తెలిపారు. డ్యామ్ లోకి వచ్చిన నీరు అన్ని తూముకు షట్టర్ లేకపోవడంతో వృధాగా వెళ్ళిపోతున్నాయన్నారు. డ్యాంకు సంబంధించిన అధికారులతో చర్చించి డ్యాంకు షట్టర్ మరమ్మతులు చేయించవలసిందిగా వారు కోరారు. అనంతరం పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ డ్యాం కు సంబంధించిన ఇ ఇ మాట్లాడి తూముకు షట్టర్ బిగించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కొలుముల పల్లె పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవమాన భారంతో వ్యక్తి ఆత్మహత్య



చెన్నూరు మేజర్‌న్యూస్ :వ్యక్తి తిట్టాడని అవమాన భారంతో మనస్థాపానికి గురై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.సీఐ నారాయణ యాదవ్ తెలిపిన వివరాల మేరకు ఉప్పరపల్లికు చెందిన గాజులపల్లి శివనాథ్ రెడ్డి కడపలోని ఓ ప్రైవేటు ట్రావెల్స్ పనిచేస్తుండే వాడని ఆర్థిక సమస్యల కారణంగా కొన్ని రోజుల క్రితం కడప నబీకోటకు చెందిన కొప్పర్తి మోహన్ రెడ్డి అనే ఫైనాన్స్ వద్ద రూ 1,72,000 వేల రూపాయలు అప్పుగా తీసుకోవడం జరిగిందని.తర్వాత కొద్ది రోజులకు అప్పు మొత్తం చెల్లించినప్పటికీ సదర్ ఫైనాన్సర్ ఇంకా కొంత డబ్బు చెల్లించాలంటూ వేధించేవాడని తెలిపారు.గత నెల 31వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో కడప 7 రోడ్ల కూడలి వద్ద ఫైనాన్సర్ మోహన్ రెడ్డి శివనాథరెడ్డిని ఇంకా కొంత మొత్తం డబ్బులు అప్పు చెల్లించాలని అవమానకరంగా పరుష పదజాలంతో అసభ్యకరంగా బూతులు తిట్టడంతో పాటు శివనాథరెడ్డి వద్ద ఉన్న రూ 7 వేలు లాక్కున్నాడని తెలిపారు. అనంతరం ఇంటికి వచ్చిన శివనాథ రెడ్డి జరిగిన విషయాన్ని తన భార్యకు చెప్పుకొని తీవ్రంగా బాధపడినట్లు తెలిపారు. మనస్థాపానికి గురైన శివనాథరెడ్డి గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.మృతుని భార్య గంగాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణ

మొదటిపేజీ తరువాయి

సంబంధించిన డాక్యుమెంట్లపైనా ఫిర్యాదు చేశారు. ఈ డాక్యుమెంట్లు అన్నీ కూడా ఏపీఐఐసీ అధికారులు సిద్ధులపల్లెలో ఒకే కుటుంబానికి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినవే కావడం, రిజిస్ట్రేషన్ సమయంలో భూమికి సంబంధించిన ఆధారాలు గానీ, కనీసం అడ్రస్ ప్రూఫ్ లు గానీ పెట్టకపోవడం వల్ల ఈ ఫిర్యాదుకు ప్రాధాన్యత సంతరించుకుంది.

**మరో 20 దాక్యుమెంట్లు ఉన్నాయి : బి.ఆకేపాటి శివశంకర్ రెడ్డి**

ఏ ఒక్క ఆధారం కూడా జత పరచకుండా లగ్నపత్రికలు రాసుకున్నట్లు రాసుకున్నా రాజంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారు. అలాంటి 20 డాక్యుమెంట్ల సమాచారం నా వద్ద ఉంది. అయితే ప్రభుత్వ, టీటీడీ ఆస్తులకు సంబంధించిన ముఖ్యమైన డాక్యుమెంట్లపైనే ఫిర్యాదు చేశాను. దీనిపై స్పందించినందుకు డీఐజీకి ధన్యవాదాలు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యమైతే మాత్రం మరో పెద్ద గోల్ మాల్ చేసి డీఐజీని కూడా గందరగోళంలో పడేయగల సత్తా అక్రమార్కులకు ఉంది.

# గెలిచినప్పటి నుంచి ఇదే తంతు

మొదటిపేజీ తరువాయి

మరి ఇలా వారు ధైర్యంగా చేయడానికి సహకరిస్తుంది ఎవరో తెలియదు కానీ శాంతిభద్రతలకు భంగం కలిగేలా పెనగలూరు మండలంలో పరిస్థితి తయారవుతున్న వాటిని అరికట్టేందుకు మాత్రం అధికారులకు మనసు రావడంలేదని, ఇలాగే పరిస్థితి కొనసాగితే ముందు అధికార పార్టీ నాయకులు కూడా అనుమానితులపై చర్యలు తీసుకునే అవకాశం మెండుగా ఉందని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమానితులను విచారించి ఫ్లెక్సీలను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే తాము కూడా అదే పద్ధతిలో సమాధానం చెప్పవలసి ఉంటుందని పలువురు అధికార పార్టీ నాయకులు హెచ్చరిస్తున్నారు. మరి చూడాలి అధికారులు ఇలాంటి చర్యలను అడ్డుకుంటారో లేక అధికార పార్టీ నాయకులు కూడా ఇలాంటి చర్యలకే పాల్పడేలా మౌనం వహిస్తారో,,,

# శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారికి చీర సారె కార్యక్రమం





చెన్నూరు మేజర్‌న్యూస్: చెన్నూరు మండల కేంద్రంలోని పరమట వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారి 95వ జయంతి ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైభవంగా నిర్వహించారు ఇందులో భాగంగా మహిళలు,భక్తులు అమ్మవారికి చీరె సారె సమర్పించారు.వేకువ జామున నుండి అమ్మవారికి అభిషేకం, అర్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక సరస్వతి నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి చీర సారె కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు అమ్మవారికి చీర జాకెట్ తోపాటు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గాజులు టెంకాయ,పిండి పదార్థాలు పూజ సామాగ్రి ఓ గంపలో పెట్టుకుని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుంచి కేరళ వాయిద్యాలతో ఊరేగింపుగా పుర విధుల గుండా పడమట వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయం వరకు ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ రకాల వేశధారణలతో అశ్వాలు,కేరళ వాయిద్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్: క్షేత్రస్థాయి ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం శుక్రవారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమణమ్మ నూతనంగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్చంతో సత్కరించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే క్షేత్రస్థాయికి సమాచారం అందించి సత్వరమే సమస్యల పరిష్కారం చేసి మండలం అభివృద్ధి దిశగా పయనించే విధంగా తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, వీరాంజనేయ రెడ్డి, సుంకేసుల. భాష, ముద్దుకృష్ణారెడ్డి, నామాల. వెంకటయ్య, పత్తి సుబ్బరాయుడు, వినోద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డిలు ఉన్నారు.

# ఎండియు వాహనాలు నిలిపివేత

## నెలలు తరబడి ఆ గ్రామాలలో ఇంటింటికి బియ్యం పంపిణీ చేరన వైనం

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం రాష్ట్రవ్యాప్తంగా బియ్యం పంపిణీ చాలా ప్రాంతాలలో పకడ్బందీగా జరుగుతున్నప్పటికీ చిట్వేలి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ లో కొన్ని గ్రామాలలో బియ్యం పంపిణీ ఇంటింటికి వాహనం ద్వారా ఇవ్వడం లేదు అనేకసార్లు సమస్యను అధికార దృష్టికి తెచ్చినప్పటికీ కూడా వారి స్పందన మాత్రం పూర్తిగా లేదు రాజుగుంట చెర్లోపల్లి చింతల చలికా అనుంపల్లి మైల పల్లి రాసపల్లి గొల్లపల్లి మాలేమారిపురం గరుగుపల్లి గ్రామాలలోని ప్రజలు బియ్యం తీసుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు ఆ సంబంధిత డీలర్ల ద్వారానే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో ఉన్న గోడం దగ్గరనే బియ్యం పంపిణీ చేస్తున్నారు అక్కడికి వెళ్లిన ప్రజలు గంటలు తరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి వస్తుంది సమస్యను పరిష్కరించడంలో అధికారుల చొరవ చూపకపోతే మా సమస్యలు ఎలా తీరుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పేదవాడికి ఆకలి తీర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్న మాట వాస్తవము రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలు జరుగుతున్నప్పటికీ మేము చేసిన తప్పేంటి ఎందుకు మాకు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ చేయలేదని ఆ గ్రామాల ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్న అధికారులు చిట్వేలి మండల అధికారుల నిర్లక్ష్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి తిరిగి ఇండియా వాహనాల ద్వారా మా గ్రామాలకు బియ్యం పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు సంవత్సరాల తరబడి వాహనాలు ఉండడం వలన వాహనాల కూడా పూర్తిగా పాడైపోతున్నాయని రాజుగుంట సచివాలయానికి సంబంధించిన ఎండియు వాహనం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో ఉంది. మాలేమార్ పురం పంచాయతీ సచివాలయానికి సంబంధించిన ఎండియు వాహనం ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో లేకపోవడంతో తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి తక్షణమే అధికారులు ఆ వాహనం మండలాధికారులు స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ ఆస్తికి రక్షణకు భద్రత కల్పించాలని ప్రజలు అధికారులకు గుర్తు చేస్తుంటే అధికారుల పనితీరు ఏ స్థాయిలో ఉందో అర్థం అర్థం చేసుకోవచ్చు మాకు న్యాయం జరగకపోతే జిల్లాస్థాయిలో జరిగే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని ఆ గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు

# సంస్కారం లేని విద్య సమాజానికి ప్రమాదం : తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: సంస్కారం లేని విద్య సమాజానికి ప్రమాదమని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నారాయణ విద్యా సంస్థ ఫ్రెషర్స్ డే వేడుక కార్యక్రమంలో తులసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విధ్యార్థి దశ మానవ జీవితంలో స్వర్ణ యుగం లాంటిదని, అన్ని సంపదలోకెల్లా విద్య సంపద ప్రధానమైందన్నారు. అందుకు ప్రతి విద్యార్థి కష్టపడి, ఇష్టపడి చదివినప్పుడే మంచి విజయాన్ని సొంతం చేసుకోగలరన్నారు. పట్టుదల, ఆత్మవిశ్వాసంతో దేన్నైనా సాధించవచ్చు న్నారు. కలలు కనండి – కలలను సాకారం చేసుకోండి అని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఇచ్చిన సందేశాన్ని అమలు చేయాలని విధ్యార్థులను సూచించారు. విద్యతో సమాజాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం సాధ్యమని తెలిపారు. తమ లక్ష్యాలను, తల్లి దండ్రుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా విధ్యార్థులు అడుగులు వేయాల న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, కాంగ్రెస్ నాయకులు అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, రాజా, వినయ్ పాల్గొన్నారు.

# ఎంపిటిసికి ఎమ్మెల్యే పరామర్శ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణంలోని మూడవ ఎంపీటీసీ అయిన సుంకర ఇసాక్‌ను బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ దాసరి సుధా పరామర్శించారు. నెల్లూరు కిమ్స్ ఆసుపత్రిలో ఇసాక్ గుండె ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని అధైర్య పడద్దని ఇసాక్ కు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, చెన్నూ రాజశేఖర్, సర్పంచులు చిత్త రవి ప్రకాష్ రెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలు పంపకం



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ఆంధ్ర రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీ తో గెలిచి అత్యధిక స్థానాలు చేజెక్కించుకొని తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా. చంద్రబాబునాయుడు, ముఖ్య మంత్రిగా, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్‌కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా అధికారంలోకి రావడం జరిగిం ది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఇరువురి చిత్రపటాలు ఏర్పాటు చేయడం నిమిత్తం శుక్రవారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట పంచాయతీ కార్యాలయంలో మండల జనసేన పార్టీ నాయకుడు ఏలేశ్వరం. మధుస్వామి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్ర పటాలను స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసేందుకు సిబ్బంది నాగమల్లేష్‌కు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ నాయకుడు ఏలేశ్వరం. మధుస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో అఖండ మెజార్టీతో స్థానాలను చేజెక్కించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. త్రిముఖ పార్టీల నాయకత్వంలో, పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి లోకి వస్తుందని రాష్ట్ర ప్రజలు మంచి సుపరిపాలనతో సంక్షేమ పథకాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని ఆశాభావం వ్యక్తం చేశాడు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది జనార్ధన్ ఉన్నారు.

# పోలేరమ్మ తల్లికి ఘనంగా బిందేసేవ



ప్రొద్దుటూరు (క్రైమ్) పోలే రమ్మ తల్లికి ఘనంగా బిందసేవా కార్య క్రమాన్ని శుక్రవారం ఆడపడు చులు నిర్వహించారు. పోలేరమ్మ పుట్టినరోజు కావడంతో ఆచా ర్లకాలనిలోని శ్రీపోతులూరి వీర రాహ్మేంద్రస్వామి గుడినుండి పోలే రమ్మ ను తప్పేట్లతో బాణాసంచా పేలుస్తూ బిందే సేవను కొనసాగించారు. అనంతరం కాలువకట్టపై వున్న అమెగుడిలో పోలేరమ్మ దింపి మహిళలు సేవచేస్తు నీతిబిందెలతో సేవచేశారు. కార్యక్రమంలో గుడిపూజరి నరసిం హాచార్యులు పాల్గొన్నారు

# రాఘవారాజుపురం - రాజీవ్ గిరిజన" కాలని రోడ్డును పరిశీలన

## పారబట్టి రోడ్డు లెవెలింగ్ చేసిన బత్యాల చంగల్ రాయుడు





రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ శుక్రవారం రైల్వేకోడూరు మండలం రాఘవరాజుపురం నుండి రాజీవ్ గిరిజన కాలనీకి వేస్తున్న రోడ్డును మాజీ ఎమ్మెల్సీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కూలీ లు సరిగా పనిచేయకపోవడంతో స్వయంగా ఆయనే చేత పారబట్టి రోడ్డు లెవె లింగ్ చేసి చూపించడంతో పనులపై ఆయనకున్న శ్రద్ధ అలాంటిదని చుట్టు పక్కల రైతులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమారాజ్, మాజీ ఎంపీటీసీ నిమ్మకాయల మోహన్ రెడ్డి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై హర్షం



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అంబకపల్లి మునెయ్య మిద్దె. మురళి బిజెపి నాయకులు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వాటిలో భాగంగా శుక్రవారం స్థానిక పులివెందుల పాత బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠా యిలు పంచిన అనంతరం టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మునయ్య తొండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మురళి మాట్లాడుతూ ముందుగా మందకృష్ణ మాదిగ కి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన వివిధ రాజకీయ పార్టీలకు పులివెందులకు వచ్చి మాతో భాగస్వామ్యం అయినా బిజెపి జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డికి కృతజ్ఞ తలు తెలుపుకుంటూ మాదిగల 30 ఏళ్ల పోరాట కలను సాకారం చేయడంలో చివరి ఘట్టంలో ఉన్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును కనుగుణంగా ఎస్సీ వర్గీకరణ దిశగా అడుగులు వేసి మాదిగలకు చిరకాల స్వప్నం నెరవేర్చాలని వారు అన్నారు. కార్య క్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీరాములు తెలుగుదేశం పార్టీ ఎస్సీసెల్ నాయకులు ఈశ్వరయ్య సిద్దయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తల్లిపాలతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది



పెద్దమండ్యం : తల్లి పాలతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని కోటకడపల్లి ఐసిడిఎస్ సూపర్ వైసర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కోటకాడపల్లి పంచాయతీ తాటిమాకుల పల్లి అంగన్వాడి కేంద్రం నందు తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు వరం లాంటిదని ప్రతి తల్లి ఈ విషయం గుర్తించాలని పేర్కొన్నారు. తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని తెలియజేశారు. ప్రతి తల్లి పుట్టిన బిడ్డలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.బిడ్డ పుట్టిన మొదటి గంట లోనే తల్లి పాలు మొదలు పెట్టాలి. తల్లీ పాలు ఇవ్వాడం వలన తల్లికీ రొమ్ము క్యాన్సర్, గర్భ శాయ క్యాన్సర్ నుండి రక్షణ కలుగుతుంది.బిడ్డ కు ఇన్ఫెక్షన్ రాకుండా నిరోధిస్తుంది. శిశువులో పోషకాహార లోపం, శిశు మరణాలు తగ్గుతాయి. కార్యక్రమంలో సూపర్‌వైసర్ నాగలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త వసంత, ప్రధాన ఉపాధ్యాయులు, పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యా ర్థులు మధ్యాహ్న భోజనం తినడా నికి వీలుగా డైనింగ్ హాల్ ను నిర్మాణం చేసేందుకు మదనపల్లి శాసనసభ్యులు యం.షాజహాన్ బాషా భూమి పూజ చేశారు.శుక్రవారం జరిగిన భూమిపూజలో పాల్గొనడానికి హాజరైన ఎమ్మెల్యేకి పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. కాగా సాంప్రదాయబద్దంగా జరిగిన భూమి పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్నివిధాలుగా సహాయ,సహాకారాలు అందిస్తుందని పేర్కొన్నారు.ఎంతో ఘనచరిత్ర కలిగిన పాఠశాలలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ కూడా ప్రారంభం కావడం జరిగిందని, తద్వారా విద్యార్థులు ఇంటర్ వరకు ఇక్కడే చదువుకునే అవకాశం ఉందన్నారు. నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులని,ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లి పాలే బిడ్డకు శ్రీరామరక్ష



తొండూరు, మేజర్‌న్యూస్ : తల్లి పాలివ్వడాన్ని మెరుగుపరిచే ప్రయత్నాలను బలోపేతం చేయడానికి, ప్రతి ఏడాది ఆగస్టు 1నుండి 7 వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవాలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తార్ను ఇందులో భాగంగా ఈ సంవత్సరం అంతరాలు లేకుండా పాలిచ్చే తల్లులందరికి మద్దతు ప్రకటిద్దాం అనే థీమాతో నిర్వహిస్తున్నామని తొండూరు అంగన్వాడి సూపర్వైజర్ రవణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అలాగే రక్షణ కవచం అంతకంటే ఎక్కువ సంవత్సరాలు తల్లిపాలు పోషణ పిల్లలలో మెదడు అభివృద్ధి చెందడానికి ఏడాది వయస్సు లేదా అని పుట్టిన ఒక గంటలోపు తల్లిపాలను అందించడం. మొదటి ఆరు నెలలు ప్రత్యేకంగా తల్లి పాలు ఇవ్వడం,రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడంతో పాటు సురక్షితమైన పోషకాహారాన్ని పరిచయం చేయడంపై అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఇన్ఫెక్షన్లు పోషకాహార లోపానికి వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన రక్షణ కవచాన్ని అందించడానికి, పిల్లలలో మెదడు అభివృద్ధిని పెంచడానికి ఏడాది వయసు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు తల్లిపాల పోషణ అవసరమని ఆమె అన్నారు. ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని తొండూరు మండల పరిధిలోని అగడూరు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ రవణమ్మ ప్రారంభించార్ను ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ హెల్త్ ఆఫీసర్ నందీశ్వర రెడ్డి ఏఎన్ఎం లక్ష్మిదేవి అంగన్వాడీ టీచర్లు ఉష మల్లికా ఆయా రామాంజనమ్మ గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామినీ దర్శించుకున్న విద్యుత్ శాఖ ఈఈ



బ్రహ్మంగారిమఠం,మేజర్‌న్యూస్: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణి కృష్ణగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి ప్రత్యేక స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కులాయప్ప, అసిస్టెంట్ ఇంజనీర్ రవిశంకర్ రిటైర్డ్ ఫోరు మ్యాన్ శివ గంగయ్య ఉన్నారు.

## 63 ఎర్రచందం దుంగలను స్వాధీనం



మైదుకూరు, మేజర్‌న్యూస్:వనిపెంట అటవీరేంజ్ పరిధిలోని రిజర్వు అడవిలోకి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని సమాచారం రావడంతో జిల్లా అటవీశాఖాధికారి పి.వి. సందీప్ రెడ్డి, ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ అటవీ అధికారి ఎన్.వి. దివాకర్, వనిపెంట అటవీ క్షేత్రాధికారి జె.ప్రణీత్ రావు ఉత్తుర్వుల మేరకు వనిపెంట రేంజ్ సిబ్బంది అడవిలో కూంబింగ్ నిర్వహిస్తుండగా కొంత మంది దుండగులు ఎర్రచందనం చెట్లను నరుకుతూ వాటిని దుంగలుగా మారుస్తూ కనిపంచారు. వారిలో ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా వారిని అటవీ సిబ్బంది పట్టుకున్నారు. మిగిలిన వారు పారిపోయారన్నారు. అక్కడ దొరికిన 63 ఎర్రచందం దుంగలను స్వాధీనం చేసుకున్నామని రేంజర్ తెలిపారు. పారిపోయిన వ్యక్తులను అరెస్టు చేయడానికి గాలింపు చర్యలు చేపడుతున్నామని, ఎవరైనా అనుమాస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని రేంజర్ తెలిపారు. ఆ ఆఫరేషన్‌లో డిఆర్వో అన్సర్ హుస్సేన్, బీట్ అధికారులు, ఈశ్వరయ్య, సురేంద్ర, గంగాధర్, ప్రొటక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# శ్రీ సాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై వర్క్ షాప్



రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధా) ఆధారిత ఉద్యోగ ఉపాధి అవకాశాలపై రెండు రోజుల వర్క్ షాప్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ప్రొఫెసర్ డాక్టర్ మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలివైన సొంత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఉన్న ప్రోగ్రాం ఆధారంతో నడిచే కంప్యూటర్లకు సంబంధించిన ఇంజనీరింగ్ విజ్ఞానమే కృత్రిమ మేధా అని, వివేకానికి సవాలుగా ఉన్న సమస్యలను పరిశీలించి ఉత్తమ పరిష్కారాలను రాబట్టడమే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లక్ష్యం అని అభిప్రాయపడ్డారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని, సాధారణ పరిస్థితుల్లో మనుషులు ఆలోచించని రీతిలో కూడా కంప్యూటర్లను ఆలోచించగలిగేలా చెయ్యడం కృత్తిమ మేద పరిశోధకుల లక్ష్యమని పేర్కొన్నారు. విజన్ సిస్టం, స్పీచ్ రికగ్నిషన్ రోబోటిక్, డేటా ఇంజనీర్ ,డేటా మైనింగ్ వంటి రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని కావున విద్యార్థినీ విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై నిర్వహించే వర్క్ షాపులను, సెమినార్లను సద్వినియోగం చేసుకుని అత్యధిక వేతనం అవకాశం గల ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు , అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు సమస్యలపై దృష్టి సారించండి

### ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల లోని శ్రీ శక్తి భవనంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. వర్షాలు పడుతుండడం వలన డ్రైనేజీ పై దృష్టి పెట్టి రోగాలు ప్రబలకుండా జాగ్రత్త వహించాలన్నారు. జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మాట్లాడుతూ కవలకుంట్ల పంచాయతీ వడ్డే పాలెంలో మల్లాలమ్మ కుంట సర్వే నెంబర్1002లో దాదాపు 50 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని, అందులో దాదాపు 15 ఎకరాలు భూమిని కబ్జా చేశారని దానిపై విచారణ చేయాలని డిటి సంజీవరెడ్డిని కోరారు. ఆ గ్రామస్తులకు స్మశానానికి స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినను పట్టించుకోవడం లేదన్నారు. దమ్మనపల్లి పంచాయతీ ఈదులపల్లి ఎస్సీ కాలనీలో డీలర్ బియ్యం సరిగా పంపిణీ చేయడం లేదని సర్పంచ్ సురేంద్ర రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంకటేశ్వర పాఠశాల వద్ద పంట కాలువ కబ్జాకు గురి అయిందని దానిపై విచారించాలని డిటిని కోరారు. సర్పంచ్ యనమల సుధాకర్ మాట్లాడుతూ పట్టణంలో ఇనుప విద్యుత్ స్థంబాలు ఉన్నాయని వాటి స్థానంలో సిమెంట్ కాంక్రీట్‌తో కూడిన స్తంభాలను అమర్చాలని విద్యుత్ శాఖ ఏఈ ని కోరారు. పట్టణంలో నాలుగు రోడ్ల విస్తరణ పనులు అసంపూర్తిగా ఉండడం వల్ల అలాగే డ్రైనేజీ సరిగా లేకపోవడం వల్ల వర్షం పడితే ఎక్కడ నీరు అక్కడే ఆగి గుంతలు ఏర్పడి వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఆర్ అండ్ బి ఏఈ దృష్టికి తీసుకెళ్లగా మా వద్ద ఎలాంటి నిధులు లేవు. మేమేమీ చేయలేము అన్నారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్యానల్ స్పీకర్‌గా ఎన్నికైన ఎమ్మెల్యే డాక్టర్ సుధాను సన్మానిం చడం జరిగింది. కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండ లం ఉపా ధ్యక్షులు రాజశేఖర్ మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఎంపీడీవో వరప్ర సాదరావు డిప్యూటీ తహసిల్దార్ సంజీవరెడ్డి కో ఆప్షన్ నెంబర్ అల్లా, ఎంపీ టీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

### అడిషనల్ కమిషనర్ రాజేష్ చంద్రం



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని అడిషనల్ కమిషనర్ రాజేష్ చంద్రం పేర్కొన్నారు. కడప నగరంలో ఆయన శుక్రవారం మార్నింగ్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఊటుకూరు, గోశాల, పొట్లంపల్లి మరియు బాలాజీ నగర్ ప్రాంతాలను సానిటేషన్ విభాగా అధికారులు,ఇంజనీర్ విభాగా అధికారులతో కలిసి పరిశీలించారు. ఊటుకూరు నందు పరిశీలిస్తూ ప్రాంతం నందు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని, వ్యాపార దుకాణాల నుండి వ్యర్థాలను కాలవనందు వేసిన వారికి జరిమానా విధించే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడి శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. అనంతరం గోశాలను పరిశీలిస్తూ గోవులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని వాటికి కావలసినటువంటి మేతలను, ఆరోగ్య విషయంలో ఎటువంటి జాప్యం చేయరాదని అక్కడి సిబ్బందికి ఆదేశించారు. గోవుల యొక్క క్షేమ సమాచారాలను ఎప్పటికప్పుడు వెట ర్నరీ డాక్టర్ల ద్వారా పరిశీలించాలని ఎప్పటికప్పుడు వాటి బాగోగులు చూసుకు నేలా తగుచర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. అనంతరం పుట్లంపల్లి వద్ద ఉన్నటువంటి ఎస్సీసీను పరిశీలిస్తూ అక్కడ చేస్తున్నటువంటి విధానాన్ని కంపోస్ట్ యాడ్ ఎరువులను తయారు యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంపోస్ట్ యొక్క రిజిస్టర్లను పరిశీలించారు. పుట్లంపల్లి నందు పనిచేయుచున్నటువంటి వారితో మాట్లాడుతూ వారికి కేటాయించినటువంటి టార్గెట్లను ఎప్పటికప్పుడు అయిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని వారి యొక్క పని యందు ఎటువంటి ఆలస్యం చేయరాదని ఆదేశించారు. అనంతరం బాలాజీ నగర్ వద్దనున్నటువంటి ఎస్వీ డిగ్రీ కాలేజ్ బ్రిడ్జిలను పరిశీలిస్తూ బ్రిడ్జి కింద అంతయు కూడా చెత్త మరియు పలు వ్యర్థాలను వేయిచున్నారని అక్కడ ఎటువంటి వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశిస్తూ ఆ యొక్క చెత్త చదారాలను శుభ్రం చేసేలా తగు చర్యలు తీసుకోవలసినదిగా ఇంజనీరింగ్ విభాగా అధికారులకు సూచించారు.

## పింగళి వెంకయ్యకు ఘన నివాళి

### జాతీయ జెండా రూపకర్త తెలుగువాడు కావడం గర్వకారణం

### ఆర్కే.వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



వేంపల్లె మేజర్‌న్యూస్: భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యకు ఘన నివాళులర్పించారు. ఆయన జయంతి సందర్భంగా ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య తెలుగువాడు కావడం గర్వకారణమన్నారు. దాదాపు అర్ధ శతాబ్దం పాటు మహాత్మాగాంధీతో స్వాతంత్ర్యోద్యమంలో పింగళి వెంకయ్య పాల్గొన్నారన్నారు. దేశభక్తి, పత్తిలో మేలైన వంగడాల సృష్టి, వజ్రాల తవ్వకాలు, వాటి నాణ్యతపై వివిధ పరిశోధనలు చేశారన్నారు. అలాగే ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి జాతిపట్ల, దేశంపట్ల గౌరవం పెంపోదించుకోవాలని, మంచి ఆశయాన్ని ఏర్పరచుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్, ఆర్థిక అధికారిణి కోటేశ్వరి, అకాడమిక్ డీన్ రత్న కుమారి, సిఇఓ రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధుసూదన్, పిఆర్ఓ తిరుపతి రెడ్డి, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి పనితీరుపై మంత్రి అసంతృప్తి

మొదటిపేజీ తరువాయి




నారా చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

**క్యాజువాలిటిని ప్లాక్ ప్రకారం పాత భవనంలోనే ఏర్పాటు చేయాలని వినతి :**

రాయచోటి పెద్దాసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి ప్రమాదాలకు గురైన వారు, బర్నింగ్ కేసులు, అత్యవనర కేసులు వస్తుంటాయి. అందు కోసం పాత భవనంలో ప్లాన్ ప్రకారం క్యాజువాలిటి వార్డును ఏర్పాటు చేసేందుకు 25 లక్షలతో టెండర్లు కూడా పిలవడం జరిగింది. ప్లాన్ ప్రకారం పాత భవనంలో క్యాజువాలిటి వార్డు పక్కన క్యావాలిటి ఎక్స రే సౌకర్యం, స్కానింగ్, అనంతరం పెషంట్లకు రెండు వార్డులు, అనంతరం ఆపరేషన్ థియేటర్ ఉండే విధంగా ఏర్పాటు చేశారు. ఈ ప్లాన్ ప్రకారం క్యాజువాలిటి వార్డును వక్కన పెట్టి నిరంతరం రోగులు తిరిగే ప్రదేశంలో క్యాజువాలిటి వార్డు పెట్టడంపై మంత్రి రాముడు నూపరిన్‌టెండెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల మధ్యలో నుంచి అత్యవనర కేసులు ఏ విధంగా క్యాజువాలిటి వార్డుకు తీసుకుని పోతారని ప్రశ్నించారు. అందుకు నూపరింటిండెంట్ నిమ్మకుండిపోయారు. పాత భవనంలోనే ప్లాన్ ప్రకారం క్యాజువాలిటి వార్డును ఏర్పాటు చేస్తే బాగుంటుందని సీనియర్ సివిల్ సర్జన్ స్పెషలిస్టు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. ఆ విధంగా ఎందుకు చేయలేదని మంత్రి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సర్జికల్ వార్డులో డయాలనిన్ వార్డు పెట్టడంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఆపరేషన్ చేసిన పెషంట్ల మధ్యలో చీము, నెత్తురు కారుతున్న పెషంట్లు పెట్టడంతో ఆపరేషన్ చేసిన వారికి ఇన్ఫెక్షన్ల ఆవుతుందని కాబట్టి సర్జికల్ వార్డును అదే విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ఆనుపత్రి పనితీరు మెరుగు పడాలని సూచించారు.

**ఎంఐజి లేఔట్ ను పరిశీలించిన మంత్రి**

మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్మిస్తున్న ఎం ఐ జి లేఅవుట్ పనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ఎం ఐ జి లేఔట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మందడిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్న ఎంఐజి లేఔట్ లో పనులు త్వరితగతను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాయచోటి పట్టణ పరిసర ప్రాంతం దిగువ అబ్బవరం దగ్గర నిర్మిస్తున్న ఎం ఐ జి లేఅవుట్ కు సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పైప్ లైన్, రోడ్లు నిర్మాణం, వంటి పనులు వేగవంతం చేయాలన్నారు. ఎంఐజీ లేవుట్ తో పట్టణ ప్రాంతాల్లోని మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేరు తుందని అధికారులు త్వరితగతిన లేఅవుట్ పనులు పూర్తి చేయాలన్నారు.

**క్రికెట్ స్టేడియంను పరిశీలించిన మంత్రి**

జిల్లా కేంద్రంలో రూపుదిద్దుకుంటున్న క్రికెట్ స్టేడియంను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి మండలం దిగువ అబ్బవరం గ్రామపంచాయతీ నక్కలవాండ్లపల్లి వద్ద 32.62 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం పూర్తి అయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతున్నారు. అన్నమయ్య జిల్లాలో పెద్ద క్రికెట్ స్టేడియం నిర్మించుకోవడం ఎంతో శుభ పరిణామం అని స్టేడియం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి**

పేదల ఆకలి తీర్చడానికి రాయచోటి పట్టణంలోని పాత బస్టాండు నందు నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను శుక్రవారం నాడు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం ఏంతో శుభ పరిణామమన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టుపోతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలపాలన్నారు. గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని మళ్లీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి కూలీల కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : అనగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగింది. ఆలు పెరగని పోరాటయోధుడు మందకృష్ణ మాదిగకి శుభాకాంక్షలు వర్గీకరణకు మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది మాట నిలబెట్టుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదములు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ నట్లు బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు మాట్లాడుతూ పులివెందుల అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహారానికి పూలమాలవేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి భారత ప్రధాని న్యాయమూర్తి జస్టిస్ చంద్ర సూడు అధ్యక్షతన ఏడుగురు న్యాయమూర్తులు ధర్మాసనం 2024 ఆగస్టు ఒకటవ తేదీన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఏ బి సి డి పై ఒక అద్భుతమైన తీర్పు వెలువరించినది. ఈ తీర్పు భారత దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థలకు ఎంతో గౌరవాన్ని పెంచినది అసుటలో సందేహమే లేదు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ గత 30ఏళ్లగా జనాభా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ అయ్యా కులములు వారికి ఏ బి సిడిగా 30 సంవత్సరాలుగా పంపకం చేయాలని పోరాటం చేసిన నా మాదిగ సోదరులకు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా కార్యక్రమానికి సంఘీభావం



ముద్దనూరు మేజర్ న్యూస్ ముద్దనూరు మండలం, పెద్ద దుద్యాల గ్రామ సమీపంలో ఉన్న ఫ్యాక్టరీ వాతావరణ కాలుష్యాన్ని కలుగజేస్తూ, సమీప గ్రామ ప్రజలకు ఇబ్బంది కరంగా ఉందని, ఈ ఫ్యాక్టరీని మూసివేయాలని గత కొన్ని రోజులుగా గ్రామస్తులు ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయమై రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కె.వెంకటసుబ్బారెడ్డి శుక్రవారం ఇక్కడికి విచ్చేసి, ఇక్కడ జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి తన సంఘీభావాన్ని తెలిపారు. పలువురు తమ సంఘీభావాన్ని తెలపడం జరిగింది.

# ఎస్సీ వర్గీకరణ పై తీర్పు చారిత్రాత్మకం



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని రాష్ట్ర, జిల్లా, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు విజయోత్సవ కార్యక్రమంలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ముద్దనూరు పాత బస్టాండ్ లో విజయోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు విశేష సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలో ధర్మాసనం వెలువరించిన తీర్పు చారిత్రాత్మకం అని పేర్కొన్నారు. ఈ విజయోత్సవం సందర్భంగా ముద్దనూరు పాత బస్టాండు డప్పులతో మారుమోగిపోయింది. ఇక్కడ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు మాదిగలు ఆనందం వ్యక్తం చేశారు. వివిధ ప్రదేశాల నుంచి ఇక్కడికి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో లారీ డి ఒకరు మృతి ఇద్దరి పరిస్థితి విషమం



పులివెందుల క్రైమ్ మేజర్‌న్యూస్ : పులి వెందుల కదిరి రోడ్డు మార్గాన దంపు యాడ్ వద్ద శుక్రవారం ఆటో లారీ ఢీకొనడంతో ఒకరు మృతి ఇద్దరి పరిస్థితి విష మంగా 12 మందికి తీవ్ర గాయాలు పాలైన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాలలోకి వెళితే పులివెందుల – కదిరి మార్గంలో ఆటోను లారీ డి కొనడంతో నాగమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరి పరిస్థితి విషమం, మరో 12 మందికి తీవ్ర గాయాలైన క్షతగాత్రులను 108 వాహనంలో ఏరియా ప్రభుత్వాసుపత్రి తరలించిన వైద్య చికిత్సలు అందించారు. ఆటోలో ఉన్న వారంతా కూలి పని కోసం పులివెందుల వస్తుండగా ఈ సంఘటన జరిగింది. వీరంతా సత్యసాయి జిల్లా బత్రేపల్లె వాసులుగా గుర్తించడం జరిగింది. వెంటనే స్థానికులు అందించిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ జరిపించి ఆటోను గుధి వెళ్లిన లారీని సీసీ కెమెరాలు ద్వారా వెళ్లిన లారీని పట్టుకొని కేసు నమోదు చేస్తామని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

# సమస్యలను పరిష్కరించేందుకు కృషి

మొదటిపేజీ తరువాయి



ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. నిరంతరం విధుల్లో ఉండే సిబ్బంది విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబ సభ్యులతో గడపాలని సూచించారు. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, యోగా, ధ్యానం, వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మరింత ఉత్సాహంతో విధులు నిర్వర్తించవచ్చున్నారు. క్రమశిక్షణ, అంకితభా వంతో విధులు నిర్వర్తించి రాష్ట్రంలో కడప జిల్లా ఏ.ఆర్ ను ప్రత్యేక స్థానంలో నిలపాలని జిల్లా ఎస్.పి వి. హర్షవర్ధన్ రాజు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ వి.కృష్ణారావు, ఏ.ఆర్ డిఎస్పీ మురళీధర్, ఎ.ఒ జ్యోతి, ఆర్.ఐలు ఆనంద్, శ్రీశైల రెడ్డి వీరేష్, టైటస్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉ ప్పు శంకర్, ఆర్.ఎస్.ఐ లు, డి.పి.ఓ సిబ్బంది, బి.డి టీమ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రియల్ భూదందా...!

## డికెటి భూముల్లో వెంచర్

## చెరువు కూడా కబ్జా...!



కాశినాయన మేజర్‌న్యూస్: అదిప్రభుత్వ భూమా...పట్టాభూమా డికేటి భూమా.. చేరువా ఏదైతే మా కేంటీ,ఎవరిభూమైతేమాకేంటీ..మన కున్న ధన, కండ, రాజకీయ బలానికి అడ్డేవ్వరువస్తారు..వచ్చినా తట్టుకో గలరా ..మాకం టికి కన్పిస్తే చాలు వెంచర్ల రియల్ దందా జరగాల్సింది అన్న ఆలోచనలో విచ్చలవిడిగారెచ్చి పోతున్నారు భూదందా కోరులు. ఇంత రియల్ భూదందా ఎక్కడ జరుగుతుందనేది మీ డౌటా.. అయితే కాశీనాయన మండలం కత్తెం గండ్ల గ్రామ పంచాయతీ లోని రెడ్డికొట్టాల గ్రామ సమీపంలో వెల సిన వెంచర్ల దగ్గరకు వెళ్లి చూడా ల్సిందే.కడపజిల్లా రెడ్డికొట్టాల గ్రామ సమీపంలో పెద్ద రాజకీయ నేపథ్యం ఉన్న కొందరు రియల్ భూదందా మొదలెట్టారు.ఇక్కడ వేసిన వెంచర్లలో మధ్యలో పట్టా రిజిస్టర్ భూమి చుట్టూ డికేటి పట్టభూమి. మరొక ప్రక్క చెరువు ఆక్రమించు వెరసి జే ఆర్ ఆర్ లక్కీ సిటీ పేరుతో వెంచర్ల నువేశారు.సర్వేనెంబర్లు2134,2136 డికేటి భూమి,సర్వేనెంబర్ 2146 చెరువు ఉండగా వీటి మధ్య లో కొంత పట్టాభూమి కొనుగోలు చేసి వెంచర్ల వేశారు. వెంచర్ల లో ప్లాట్లు కొనుగోలు చేసేవారికి సౌలభ్యం గా ఉండేందుకు చెరువులో 70 సెంట్లను ఆక్రమించి గుడి, స్విమ్మింగ్ ఫూల్ నిర్మాణంచేశారు. డికేటిభూముల్లో ,ల్యాండ్ కన్వర్షన్ చేయకుండా ఏ విదంగా వెంచర్ల వేస్తారని అదే కాశి నాయన మండలం ఆనంవారిపల్లె ఎరమల సుధాకర్ రెడ్డి సమాచార హక్కు చట్టం ద్వారా తహాశీల్దార్ కార్యాలయంలో దరకాస్తూ చేస్తే వారిచ్చిన సమాచారం దిమ్మ తిరిగే షాక్ ఇచ్చింది.ఈలాండ్ కు కన్వర్షన్ కు బద్వేలుఆర్డీఓ కు సిపారస్సులు చేసింది అప్పటితహాశీల్దార్ రామచంద్రుడు,డిప్యూటీ తహాశీ ల్దార్లు లక్ష్మి ప్రసన్న,సత్యమూర్తి, ఆర్ ఐ వెంకట రమణ,మండల సర్వేయర్ శివ కుమార్,పంచాయతీ కార్యదర్శి హరిబాబులు ఉన్నారు. ల్యాండ్ కన్వీనర్ కు ఫైల్ పంపేటప్పుడు భూమి సర్వే చేసి పట్టా భూమా, డికేటి భూమా,చేరువా అనేదిచూడాలి. ఇవ్వేమి చూడకుండా వాళ్ళు ఇచ్చిన ముడుపులతో కళ్ళు మూసుకొని సంతకాలు హడావిడి చేశారు.అదే అధికారులు మళ్ళీ ఇప్పుడు డికేటి భూమి చెరువులో వెంచర్లను వేశారని, హడావుడిగా తెలుగు గంగ అధికారులకు లేఖ పెట్టడం ఆంతర్యం ఏమిటి అనేది ప్రశ్నగా మిగిలింది. దీనిపైన జిల్లా కలెక్టర్ లోతుగా దర్యాప్తు చేస్తే అక్రమార్కుల బండారం బయట పడుతోంది. ఆవిధంగా చేస్తారో లేదో చూద్దాం.



# రైతుల పక్షపాతి చంద్రబాబు

### నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చూస్తా

### ఎండిపోయిన మినుము పంటను పరిశీలించిన ఎమ్మెల్యే




కమలాపురం మేజర్ న్యూస్ : పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేటట్లు చూస్తామని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, చదిపిరాళ్ల గ్రామంలో ఎండిపోయిన మినుము పంటను జిల్లా వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు వర్షాలు పడకపోవడం వలన పంటలు వేసి పండక నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు కృషి చేస్తానని అన్నారు, పంటలు చేతికొచ్చే పరిస్థితి కనిపించలేదని రైతులంతా చాలా ఇబ్బంది పడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు, కమలాపురం వల్లూరు మండలాల్లో ఖరీఫ్ సీజన్లో దాదాపు 5వేల ఎకరాల్లో వేసిన మినుము పంట సకాలంలో వర్షాలు కురవకపోవడంతో మినుముతోపాటు ఇతర పంటలు ఎండిపోవడం జరిగిందన్నారు, అన్నం పెట్టే ప్రతి రైతు రాజు అని అలాంటి రైతు పంటలు సరిగా పండకా నేడు అప్పుల పాలతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు, రైతులు నష్టపోయిన పంటను ఈ క్రాప్ ద్వారా అంచనా వేసి నివేదిక తయారు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్తానన్నారు, రైతుల పక్షపాతి చంద్రబాబు ప్రతి రైతును ఆదుకుంటారని తెలిపారు, అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులంతా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు, త్వరలోనే ఆయా గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పర్యటిస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సరస్వతి, నియోజకవర్గం టిడిపి రైతు సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కడప పార్లమెంట్ టీడీపీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ భాషా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ టిడిపి నాయకుడు జంపాల నరసింహారెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు రాఘవరెడ్డి, వాసుదేవ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, దివాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్, పందిళ్ళపల్లి రఘునాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చిన్న సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శంకర్ యాదవ్, రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# తల్లిపాలలో బిడ్డకు పోషకాలు

## సూపర్‌వైజర్ మణెమ్మ



పుల్లంపేట, మేజర్‌న్యూస్. తల్లిపాలలో అనేక పోషకాలు ఉంటాయని కావున ప్రతి తల్లి బిడ్డ పుట్టిన వెంటనే స్థాపించాలనీ అంగన్వాడి సూపర్వైజర్ మణెమ్మ తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పుల్లంపేట మండలం వత్తలూరులో తల్లిపాల వారోత్సవాల అవగాహన ర్యాలీ నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించారు.కావున ప్రతి ఒక్కరూ తల్లి పాలు బిడ్డలకు అందించాలని ఆమె తెలిపారు. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గ్రామ సర్వేయర్



రామాపురం, మేజర్‌న్యూస్: ఆగస్టు నెల పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కసి రెడ్డి గారి పల్లి గ్రామ సర్వేయర్ నిఖిల్ నాయక్ పింఛన్దారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి వేలూరు నారాయణద్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అక్కడికి వెళ్లి పింఛన్ ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు. గురువారం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్న పింఛన్ల కార్యక్రమం లో భాగంగా సర్వేర్ నిఖిల్ నాయక్ తన క్లస్టర్ పరిధిలో పింఛన్దారుడు రెడ్యానాయక్ రోడ్డు ప్రమాదంలో గాయపడి గత నెల రోజుల నుండి వేలూరులో చికిత్స పొందుతు సొంత ఊరికి రాలేని పరిస్థితుల్లో ఉండగా సర్వేయర్ నిఖిల్ నాయక్ అక్కడికి వెళ్లి పింఛన్ ఇచ్చి తన మానవతాన్ని చాటుకున్నారు.

# జన చైతన్య రైతు ఉత్పత్తిదాల సహకార సంఘం సర్వసభ్య సమావేశం



రామాపురం మేజర్ న్యూస్: కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం నీలకంఠరావుపేట పంచాయతీ పరిధిలోని జనచైతన్య రైతు ఉత్పత్తుల సహకార సంఘం సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశమునకు జనచైతన్య అధ్యక్షులు జి గోపాల్ అధ్యక్షత వహించడం జరిగినది. ఈ సమావేశమునకు కెవికె నుండి టి మహేష్. కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ రీజనల్ కోఆర్డినేటర్ నర్సిరెడ్డి. హార్టికల్చర్ ఏవో నాగమణి. జన చైతన్య ఈడి బ్రహ్మయ్య సి మనోరమాదేవి. సురేంద్ర. రాఘవ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షులు ఎం అశోక్ రాజు మాట్లాడుతూ సంఘము యొక్క స్థితిగతులను గురించి వివరించడం జరిగినది. అనంతరం రాఘవ రెడ్డి మాట్లాడుతూ రైతు సంఘం నందు మొత్తం 215 మంది సభ్యులు ఉన్నారని. షేర్ క్యాపిటల్ ఒక్క లక్ష 7500 వేలు రూపాయలు ఉన్నదని. రైతు నుంచి 2,150/- మెంబర్షిప్ ద్వారా వచ్చిన పైకమని మరియు కోరమండల్ ఫర్టిలైజర్ వారితో డీలర్షిప్ కొరకు రూ 1,25,000 లు డిపాజిట్ చేయడం జరిగినదని అన్నారు. 215 మంది సభ్యులు రామాపురం మండలం నుంచి 12 గ్రామాలలో విస్తరించి ఉన్నారని రూ 4.50 లక్షులు రూపాయలతో వరి నాటు మిషన్ రైతు సంఘం కు కొనుగోలు చేయడం జరిగినదని అన్నారు. సభనందు రైతు సంఘం కు సభ్యులు ఇంకా పెంచుకొనవలసిన అవసరం ఉందని షేర్ క్యాపిటల్ మనిషికి రెండు షీర్ల మూలధన పెంచుకొనవలెనని అన్నారు.

# రికార్డులను ఆ ప్రాంతం నుండి తొలగించి భద్రపరిచిన అధికారులు

## సూర్య దినపత్రిక వార్తకు స్పందన



చిట్వేలి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి మండలంలో ఉపాధి హామీ అధికారులు రికార్డుల నిర్వహణ లోపంగా ఉండేది సూర్య దినపత్రికలో రికార్డుల నిర్వహణపై నిర్లక్ష్యమేలా అనే శీర్షికన వార్తాపచితమైన వెంటనే ఎంపీడీవో తక్షణమే స్పందించి అత్యంత పటిష్టమైన భద్రంగా రికార్డులను భద్రపరచడం జరిగింది తక్షణమే స్పందించిన ఉపాధి హామీ సిబ్బందికి ఎంపీడీవోకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఎంతో విలువైన రికార్డులను అలా మెట్ల కింద వదిలేయడం మంచి పద్ధతి కాదు కాబట్టి తక్షణమే రికార్డుల నిర్వహణ పట్ల ఎంపీడీవో స్పందించారని ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సూర్య దినపత్రిక మండల ప్రజా సమస్యల పట్ల పత్రికా రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ముందంజలో ఉందని పత్రికా యాజమాన్యానికి కూడా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతున్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

# దృష్టి లోపం లేని విద్యా వ్యవస్థ ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా అంధత్వ నివారణ సంఘం నేత్రాధికారి సుధాకర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మునిసిపల్ పరిది లోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి చూపుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అంధత్వ నివారణ సంఘం నేత్రాధికారి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు అందుకోవాలి అంటే కంటి చూపు ప్రధానం అని, కావున తలనొప్పి, కంటి నుండి నీరు కారడం, చూపు సరిగా కనిపించక పోవడం లాంటి సమస్యలు ఉంటే వెంటనే దగ్గర లోని కంటి వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం జాతీయ అంధత్వ నివారణ సంస్థ చే నిర్వహిస్తున్న ఈ కంటి పరీక్షలు ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ అనంతరం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలలో దృష్టి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలు అందించబడును. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్య క్షులు రాజు,ఏఎన్ఎం శైలజ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా చర్చి నిర్మాణం

### చోద్యం చూస్తున్న అధికారులు



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలో కదిరి రోడ్డులో డంపు యార్డు పక్కన గల ప్రభుత్వ భూముల్లో యధా స్వేచ్ఛగా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా చర్చిని నిర్మిస్తున్న తమకు ఏమీ పట్టనట్టు చోద్యం చూస్తున్న అధికారులు ఇందులో కోసమెరుపు ఏమిటంటే కొండా దిగువున ఉన్న చెరువులో నీటిని నింపడానికి ఇరిగేషన్ అధికారులు ఏర్పాటు చేసిన పైప్‌లైన్ మీదనే చర్చిభవనం నిర్మించడం ఆశ్చర్యకరం ప్రధాన రహదారికి పక్కనే గల ప్రభుత్వ భూములు ఆక్రమిస్తు అక్రమ కట్టడాలు కడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అధికారులకే తెలియాలని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

# రెవెన్యూ భూ బాధితుల సదస్సును జయప్రదం చేయండి : సీపీఐ



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు నియోజక వర్గాల భూ రికారులను, ఉద్దేశ పూర్వకంగానే జులై 21వ తేదీ అర్ధరాత్రి కాల్చివేసిన సంఘ టన నేపథ్యంలో, ఈ నెల 4న ఆదివారం మదనపల్లిలో జరుగుతున్న రెవెన్యూ భూ బాధితుల సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.కృష్ణప్ప, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎన్ చంద్రశేఖర్ రెడ్డి,సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్ మనోహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక జ్యోతి బస్టాండులో ఈ సదస్సుకు సంబం ధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు జి. రఘునాథ్, ఎం.అష్రఫ్ అల్లి, ఎస్.తంబయ్యశెట్టి,జి. నారాయణ స్వామి, రియాజ్, మోదిన్ సాబ్, ముడి. రామన్న, రైతులు పాల్గొన్నారు.

## చైతన్య స్వచ్ఛంద సంస్థ పిల్లలు కోసం సర్కస్ ప్రదర్శన

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆవరణలో గీత సర్కస్ నిర్వాహకులు నాగరాజు వారి బృందంచే సర్కస్ ప్రదర్శింపబడ్డారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎం.పి.ఆనందన్ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ చిన్నారుల సంతోషానికి కారకులైన గీతా సర్కస్ వారి బృందాన్ని అభినందించారు.ప్రదర్శనాంతరం గీతా సర్కస్ వారి బృందానికి జ్ఞాపికతో ముత్తు ఆంగ్ల మాధ్యమ ప్రిన్సిపల్ ఏ.కవితా రాణి ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మాల్ ఉపాధ్యాయుల బృందం సత్కరించారు. కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వాన్ని నమోదు చేసుకోండి

### జనసేన నాయకులు రామ్ సిద్దు



వల్లూరు మేజర్ న్యూస్ నియోజకవర్గ పరిధిలోని జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకోవాలని కమలా పురం నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త రామ్ సిద్దు తెలిపారు, ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆగస్టు 5వ తేదీ వరకు జరుగుతుందని కమలాపురం నియోజక వర్గం లోని జనసేన నేతలంతా ప్రతి సభ్యులుగా భాగస్వాములై జనసేన సభ్యత్వ నమోదు చేయించుకోవాలన్నారు, జనసేన సభ్యత్వ నమోదు చేయించుకోవడం వలన 5 లక్షల రూపాయలు ప్రమాద జీవిత బీమా సౌకర్యం, ప్రమాద బీమా 50వేల రూపాయలు కల్పిస్తున్నారు అని అన్నారు, ఇంకా క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించు కోకుం డా ఎవరైనా ఉంటే ప్రతి ఒక్కరూ ఈనెల 5వ తేదీ లోపల సభ్యత్వ నమోదు చేయించుకోవాలన్నారు.

# ఆఖరి మజిలీని సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్న హెల్పింగ్ మైండ్స్



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : మదనపల్లి సమీపంలో బీహార్ రాష్ట్రానికి చెందిన రాజ్ బల్లి క్వారీలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు రెండు రోజుల క్రితం చనిపోవడంతో పోస్టుమార్టం నిర్వహించి, అతని దహన సంస్కారాల కోసం వారి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో మదనపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ వారు హెల్పింగ్ మైండ్స్ బృందాన్ని సంప్రదించగా అతని దహన సంస్కారాలు హిందు సాంప్రదాయ బద్ధంగా పవిత్రంగా నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భం గా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎవరు లేని వారికి తమ సంస్థ ముందుకు వచ్చి అనాథ మృతదేహాలను వారి వారి మత సాంప్రదాయ బద్ధంగా తమ సంస్థ సభ్యుల సహకారంతో నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలతోనే నిజమైన ఆత్మసంతృప్తి లభిస్తుం దని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్, కమ్మల ఆనంద్, ఇంద్ర పాల్గొన్నారు.

# మెరుగైన సాగుయాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

### – హాజరైన మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మెరుగైన సాగు యాజమాన్య పద్ధతులపై పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మదనపల్లి మండలం,కోళ్లబైలు పంచాయతీ రైతు సేవాకేంద్రం పరిధిలో మేకల వారిపల్లెలో పొలంబడి నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు పురుగు మందులు అధికంగా వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు, వేరుశనగలో ఎరువుల యాజమాన్యం, జిప్సం ఆవశ్యకత వంటి మేలైన సాగు పద్ధతులు గురించి చైతన్య పరిచామని నాగ ప్రసాద్ తెలిపారు. లైట్ ట్రాప్ ఉపయోగం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రెడ్డిశేఖర్, పృథ్వీరాజ్ ఏపీ మాస్ సంస్థ వాసుదేవరెడ్డి, అమరేంద్ర రైతులు పాల్గొన్నారు.

## ఉల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా రాష్ట్ర మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఉల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాల మహానాడు రామాజీవర్గం నిరసన ర్యాలీ స్థానిక పట్టణం నందు పాత బస్టాండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి పూలమాల వేసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన రాష్ట్ర మాలమహానాడు జిల్లా నాయకులు. కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షుడు ఉల్లి కిరణ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా ఈ నిరసన ర్యాలీ తెలియజేయడం జరిగింది.కడప జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు దళిత బిడ్డలకు ఇది బాధాకరణమని, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేస్తూ డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల ఓబులేసు, యువజన కార్యదర్శి సి కె కుమార్, సాల్మన్ రాజ్ పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరంలో విద్యార్థులు



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని శ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం 15వ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమం నిర్వాహకులు మూలి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురు వారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరం కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రారెడ్డి (బీటెక్ రవి) సతీమణి లత పాల్గొన్నారు. ఈ వృద్ధాశ్రమానికి మా రెడ్డి లత 50, 000-/- వేల రూపాయలు చెక్కును వారికి అందజేశారు.అలాగే రక్తదాన శిబిరంలో రక్తదానం ఇచ్చు వారికి ఫ్రూట్ జ్యూస్ ఆమె అందజేశారు. పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి తనయుడు సాయి శ్రీనివాసరెడ్డి రక్తదాన శిబిరంలో రక్తదాతలను అభినందించారు. వైకాపా నాయకులు బలరాం రెడ్డి, ఓవిఆర్ నాగార్జున రెడ్డి, మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రామచంద్రా రెడ్డి, డీవీ కొండారెడ్డి రక్తదానం చేయు స్టూడెంట్ ను వారు అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ వైయస్ఆర్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ రేవతి, ఈ రక్తదాన శిబిరంలో జె ఎన్ టీ యూ, లయోలా, కడప కేఎస్ ఆర్ ఎం, ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల విద్యార్థులు, పులివెందుల ప్రాంత ప్రజలు దాదాపు 151 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

# మొక్కజొన్నలో కత్తెర పురుగుకు నివారణ చర్యలు

### మండల వ్యవసాయ అధికారి రమేష్



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని ఇప్పట్ల రైతు సేవ కేంద్రం పరిధిలోని ఇప్పట్ల గ్రామంలో ఖరీఫ్‌లో పంటసాగు చేసిన మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి రమేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అలాగే వ్యవసాయధికారి రమేష్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేసిన మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ప్రధాన సమస్యగా ఉందని దీని నివారణ కు మొదటగా రైతులు లోతు దుక్కులు చేయడం వలన భూమిలో ఉండే ప్యూపాలు ఎండకు పక్షులు బారినపడి ఉధృతి తగ్గించుకోవచ్చు. అలాగే 4 లింగాకర్షక బుట్టలు అమర్చాలి. విత్తన శుద్ధి సాయంత్రీనిలిప్రోల్ లేదా తాయోమితకాజం 6 ఎంల్ ఒక కిలో విత్తనానికి కలిపి చేసుకోవడం వలన పంటను 15-21 రోజులు కాపాడుకోవచ్చు. కత్తెర పురుగు ఉధృతి ఎక్కువ గమనించినట్లయితే ఇమ్మమేక్టిన్ బెంజోయెట్ 0.4 గ్రాములు లేదా క్లోరాంట్రీనిలిప్రోలే 0.4 ఎంల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. 3%+% గ్రానుల్స్ గుళికలు మొక్క సూడులలో పడేవిదంగా వేసి నివారించుకోవచ్చని రైతులకు ఏవో రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పట్ల రైతు సేవ కేంద్రం ఇంచార్జి హరిశిల్ప, రైతులు పాల్గొన్నారు.

## తల్లిపాలలో బిడ్డకు పోషకాలు : సిడిపిఓ సుజామణి

రాజంపేట మేజర్ న్యూస్ తల్లిపాలలో అనేక పోషకాలు ఉంటాయని కావున ప్రతి తల్లి బిడ్డ పుట్టిన వెంటనే స్థాపించాలని రాజంపేట సి.డి.పి.ఓ సుజామణి తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం రాజంపేట పట్టణం మన్నూరు లోని జాండ్రపేటలో తల్లిపాల వారోత్సవాల అవగాహన ర్యాలీ నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు కే.రాణి, నాగలక్ష్మి, పార్వతి, శంకరమ్మ, సుబ్బలక్ష్మి, సునీతలతో పాటు అంగన్వాడి కార్యకర్తలు, జాండ్రపేట అంగన్వాడి టీచర్ రబియా, లావణ్య ఆశ వర్కర్లు ఆరోగ్య కార్యకర్త మహిళలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాంట్రాక్ట్ కార్మికుడు మృతి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ రాయలసీమ తాప విద్యుత్ ఉత్పత్తి కేంద్రం (ఆర్‌టిపిపి) కాంట్రాక్ట్ కార్మికుడు (మెయింటెనెన్స్)గా విధులు నిర్వహిస్తున్న ముద్దనూరు గ్రామానికి చెందిన అన్వర్ భాష (49) నాలుగు యూనిట్ 600 మెగా వాట్స్ నందు ఎస్ షిఫ్ట్ నందు హైడ్రా వెహికల్స్ ఢీకొనడంతో ప్రాజెక్ట్ ఆసుపత్రికి తరలించడం, అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరు ఆసు పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. పర్మనెంట్ ఉద్యోగి అబ్రహం అనే ఆపరేటర్ విధుల్లో ఉండగా కాంట్రాక్ట్ కార్మికుడు వెనుక ఉండిన వ్యక్తిని డ్రైవింగ్ చేస్తుండగా చోటు చేసుకున్న సంఘటనలో అన్వర్ మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన పూర్తిగా పర్యవేక్షణలోపలనే జరిగిందనీ, మృతుని కుటుంబానికి న్యాయం జరగాలని కార్మికులు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినడానికి వీలుగా డైనింగ్ హాల్ ను నిర్మాణం చేసేందుకు మదనపల్లి శాసనసభ్యులు యం.షాజహాన్ బాషా భూమి పూజ చేశారు.శుక్రవారం జరిగిన భూమిపూజలో పాల్గొనడానికి హాజరైన ఎమ్మెల్యేకి పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. కాగా సాంప్రదాయబద్ధంగా జరిగిన భూమి పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్నివిధాలుగా సహాయ,సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు.ఎంతో ఘనచరిత్ర కలిగిన పాఠశాలలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ కూడా ప్రారంభం కావడం జరిగిందని,తద్వారా విద్యార్థులు ఇంటర్ వరకు ఇక్కడే చదువుకునే అవకాశం ఉందన్నారు.నేటి విద్యార్థులే రేపటి బావిభారత పౌరులని,ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి ప్రభుత్వం మూడు ఎకరాలు భూ పంపిణీ చేయాలి:సిపిఎం




జమ్మలమడుగు మేజర్న్యూస్ : కడప జిల్లాలోని గ్రామీణ పేదలకు వలసలు నివారించాలంటే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్నాయని ఆ పొలాన్ని ప్రతి కుటుంబానికి పంపిణీ చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జి ఏసుదాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎన్జీవో మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి గ్రామీణ పేదల ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు చొప్పున ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయాలని జిల్లాలో ప్రభుత్వ భూములు అర్హులకు కాకుండా అనర్హుల రాజకీయ పలుకుబడి కలిగిన వారు ప్రజాప్రతినిధులుగా చలామణి అయ్యేవారు బినామీ పేర్లతో కొన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. అదేవిధంగా జిల్లాలో ఉన్న కొన్ని మండలాలలో ప్రభుత్వ భూములను ఆక్రమించుటకు భూ కబ్జాదారులు పెరిగిపోతున్నారు. దాదాపు 12 సంవత్సరాల నుంచి అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేయలేదు. రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలు తెలుగుదేశం, వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో అసైన్మెంట్ కమిటీ నిర్వహించకుండా వేలాది ఎకరాలు దొంగ పాస్ బుక్కులు ఆన్లైన్లో రెవెన్యూ అధికారులు నమోదు చేసినారు. పేదలకు భూ పంపిణీ విస్మరించారు నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కబ్జాలపై స్వితపత్రం విడుదల చేశారు. శ్వేతపత్రం విడుదల చేసి వదిలివేయటం కాదు ప్రభుత్వ భూములపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలి భూకబ్జాదారుల వద్ద నుంచి భూములు స్వాధీనం చేసుకోవాలి భూ కబ్జాదారులపై ల్యాండ్ గ్రాభింగ్ కేసులు నమోదు చేయాలి. అదేవిధంగా భూ సిలింగ్ యాక్ట్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు మహాత్మా గాంధీ ఉపాధి పథకంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికుల్లో సన్నకారు చిన్నకారు రైతులకు సంసారానికి 200 రోజులు పని కల్పించాలి అని నేటి ధరలకు అనుగుణంగా 600 రూపాయలు కూలి అమలు చేయాలని అప్పుడే గ్రామీణ ప్రాంతాల్లో వలసలు అరికట్టవచ్చని తెలుపుతూ ఉన్నారు. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భూ పంపిణీ, ఉపాధి హామీ చట్టాన్ని సమర్థంగా నిర్వహించడం ద్వారా వలసలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు %ూా% వినయ్ కుమార్ ఆదాము మున్నా పాల్గొన్నారు.

## పైపులైను లీకేజ్ సమస్య తీర్చండి సారు



పులివెందుల మేజర్న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్నన్న రూముల వద్ద పైప్ లైన్ లీకేజ్ సమస్య తీర్చండి అంటూ ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. వివరాలు వెళితే పులివెందుల పట్టణంలోని స్థానిక చిన్నన్న రూముల వీధిలో గత వారం రోజులుగా పైప్ లైన్ లీకేజీ కారణంగా నీరు వృధాగా పోతున్నదని సంబంధిత అధికారులు స్పందించి నీటి వృధాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతిరోజు పదుల సంఖ్యలో మున్సిపల్ కార్మికులు, సిబ్బంది ఇదే రోడ్డుపై తిరుగుతూ ఉన్నా కూడా వారి కంటికి ఇది కనపడలేదంటే ఆశ్చర్యమే. కనపడలేదా మరి మాకెందుకులే అనుకుంటున్నారా ఆ దేవునికే ఎరుక అంటూ ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైపులైను లీకేజ్ సమస్య తీర్చాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లను కలిసిన జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు



రాయచోటి, మేజర్న్యూస్:రాయచోటి లోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ,జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లను అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులు శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో మాట్లాడుతూ జర్నలిస్టుల ఇంటి స్థలాలు, జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయింపు, జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులో రాయితీ కల్పించేందుకు ఉత్తర్వులు మంజూరు చేయాలని చర్చించారు. ప్రభుత్వ విధివిధానాలకు అనుకూలంగా జర్నలిస్టులకు అన్ని విధాల సహకరిస్తామని కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు రెడ్డెయ్య యాదవ్, గౌరవాధ్యక్షుడు రమేష్ బాబు, ఉపాధ్యక్షులు శ్రీను, అహ్మద్ భాష, అస్లం, బ్రహ్మానంద రెడ్డి, సంయుక్త కార్యదర్శులు ఆదినారాయణ, మణికంఠ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. టేక్ శివ, కోశాధికారి రెడ్డి ప్రసాద్, కార్యనిర్వహక సభ్యులు సర్ఫరాజ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : పోరుమామిళ్ళ లోని ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధా ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది పని తీరును,వారు అందిస్తున్న సేవలు గురుంచి తెలుసుకోవడం జరిగింది.డాక్టర్స్ తో సమీక్ష చేసి ఆసుపత్రి కి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్స్ అందిస్తున్న సేవలు గురించి రోగులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమం లో జడ్.పి.టి.సి ముత్యాల ప్రసాద్, మండలం ఉపాధ్యక్షులు సిఎం భాషా, చిన్ను రాజశేఖర్, రంగ సముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి,టేకూరిపేట సర్పంచ్ రమణారెడ్డి, నాయకులు,డాక్టర్స్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ను కలసి అభినందించిన డాక్టర్ రాజశేఖర్



కలసపాడు మేజర్ న్యూస్ : మా సీనియర్ విద్యార్థి, చదువుల్లో మాకు మార్గదర్శకుడు విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ఐ పీ యస్ అధికారి, విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ గారిని శుక్రవారం విజయవాడ సిటీ లోవారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బద్వేల్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్. వారి ఉద్యోగ బాధ్యతల్లో మంచి పేరు ప్రఖ్యాతులు రావాలని, ఆశీస్తున్నామని డాక్టర్ డా:రాజశేఖర్ హృదయ పూర్వక అభినందనలు అభినందనలు తెలిపారు.ఇరువురు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అభినందనలు తెలుపుకున్నారు.

## రోడ్డుపై గుంతలు ఆదమరిస్తే అంతే



మైలవరం, మేజర్న్యూస్ :మైలవరం మండల పరిధిలోని తలమంచి పట్నం గ్రామంవద్ద జమ్మలమడుగు పట్టణం నుండి తాడిపత్రి కి వెళ్లే ప్రధాన రహదారి, వద్దిరాల మధ్యలో పెద్దగుంతలు పడినాయి, ప్రయానికులకు ఆ రహదారిలో ప్రయానించాలంటే నరక ప్రా యంగా మారింది. ఈ ప్రధాన రహదారిలో ఆర్టీసీ బస్సులు, లారీలు, ఆటోలు, పలు వాహనాలలో ప్రజలు ప్రయానిస్తూ ఉంటారు. రోడ్ అంతా గుంతలమయంగా మారడంతో ఆ గుంతలను తప్పించేందుకు వాహనదారులు తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది. రోడ్డుపై గుంతలు ఏర్పడే చాలా రోజులు అవుతున్న సంబంధించిన అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గుంతలు గమనించని వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. ఇకనైనా సంబంధించిన అధికారులు స్పందించి గుంతలను పూడ్చివేసి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## పచ్చదనమే మానవాళికి భవిష్యత్తు



రాజంపేట, మేజర్న్యూస్ : పెరుగుతున్న జనాభా, నగరాల పట్టణీ కరణతో పచ్చదనం రోజురోజుకూ తగ్గిపోతోంది. పాఠశాలలు తమ ప్రాంగణంలో పచ్చదనం పెంచడంపై దృష్టి సారించడం తప్పనిసరి. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వైబియన్ పల్లెకు పి.శివాజీ మొక్కలు వితరణ చేయడమే కాకుండా ఉపాధ్యాయులు, పిల్లలు మరియు గ్రామస్థులతో కలిసి నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి సుబ్బారాయుడు మాట్లాడుతూ కాలుష్య కారకాలు తగ్గడం మరియు ఆక్సిజన్ స్థాయిలు పెరగడం అంటే పిల్లలకు గాలి స్వచ్ఛంగా మరియు శుభ్రంగా ఉంటుందని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేని పెంచలయ్య మాట్లాడుతూ మొక్కల పెంపకం వలన ఇతర ప్రయోజనాలే కాకుండా, పిల్లలకు మెదడు ఉత్పాదకత పెరుగుదలకు దారితీస్తుందని తెలియజేశారు. పోతు గుంట నాగేశ్వరరావు మాట్లాడుతూ వారి చుట్టూ ఉన్న మొక్కలతో, పిల్లలు మొక్కల ప్రాముఖ్యతను తెలియజేశారు. యువ రైతు పరుశురాం మాట్లాడుతూ మొక్కలు మరియు చెట్లు పక్షులు, ఉడుతలు మొదలైన ఇతర జీవులను ఆకర్షిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహాయోపాధ్యాయిని పూర్ణిమ, అంగన్వాడీ వర్కర్ కవిత, కల్పన, ఎమ్ ఎల్ హెచ్ పి సంధ్య, యువ నాయకుడు నవీన్ ఆశావర్కర్ ఆదిలక్ష్మి, పాఠశాల ఆయా రుక్మిణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి



చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఆరు నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలు కచ్చితంగా బడిలోనే ఉండాలి అనే విషయం చిట్వేలు విద్యాశాఖ అధికారుల కు విద్యార్థుల జీవితం విలువ తెలిసినట్లు ఉంది అందుకని విద్యాశాఖ అధికారులు సీఆర్పీలు సమిష్టి కృషితో అనేక ప్రాంతాలలో బడి ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యలో ఆపేసిన వారికోసం చిట్వేలి మండలంలో జల్లేడు పడుతున్నారు ముఖ్యంగా సిఆర్పి చంద్ర శేఖర్ ఆ విషయంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుచుతూ అనేకమంది పిల్లలను బడిలో చేర్పించడానికి కృషి చేస్తుండడం అభినందించదగ్గ విషయం అందుకు మండల విద్యాశాఖ అధికారుల సహకారం పూర్తిగా ఉందని చంద్రశేఖర్ తెలియజేశారు నేడు 8వ తరగతిలో ఇద్దరినీ ఆరవ తరగతిలో ఇద్దరినీ చేర్పించి వారికి అవసరమైన విద్యాశాఖ అందించే కిట్టు ను అందజేయడం జరిగింది అందులో యూనిఫాం బుక్స్ సు సంబంధిత పరికరాలని ఉండడం వారికి ఎలాంటి అవసరం వచ్చినా కూడా తమ ముందుండి సహాయం చేస్తామని విద్యాశాఖ అధికారులు తెలియజేశారు తరువాత బాయ్స్ హాస్టల్ ను విద్యాశాఖ అధికారులు సందర్శించి అక్కడ టాయిలెట్స్ పరిశుభ్రత గురించి వార్దనకు సూచనలు ఇస్తూ ఇక్కడ ప్రస్తుతం చాలా బాగా ఉందని ఇలాగే కొనసాగించండి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ పశువుల రాజశేఖర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

### జై భీమ్ మాల మహాసేన




కడప ఏడురోడ్లు మేజర్‌న్యూస్: కేంద్ర బిజెపి, రాష్ట్ర తెలుగు దేశం ప్రభుత్వాలు తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం అన్న దమ్ముల్లాంటి మాల మాదిగల ను విడగొట్టి అంబేద్కర్ ఆలోచనా విధానానికి తూట్లు పొడవడం రాజ్యాం గానికి పూర్తి వ్యతిరేకమని జైభీమ్ మాల మహాసేన అద్యక్షులు పల్లె కొండు సంపత్ కుమార్ ఎస్సీ వర్గీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ గురువారం స్థానిక నగరం లోని మసాపేట లో ఉన్న జై భీమ్ మాల మహాసేన కార్యాలయంలో సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి కాదని , ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని 2005 సంవత్సరంలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ కొట్టివేసిందని గుర్తు చేశారు ఒక సారి ఒక విషయాన్ని తప్పని,అది పూర్తిగా నేరమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి మరోసారి అదే అంశాన్ని మల్లీ న్యాయమని దేశ అత్యున్నత న్యాయస్థానాలే ద్వంద్వ వైఖరి అవలంభిస్తే ఇక ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ఆయన మండిపడ్డారు బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ వర్గీకరణ చేయాలని అలా వర్గీకరణ చేస్తే మాదిగ సామాజిక వర్గం ఓట్లను బిజెపి పార్టీకి ఓట్లు పడతాయనే ఉద్దేశంతో బిజెపి రాజకీయ కుట్రలు, కుతంత్రాలకు తెరలేపడం మంచి పద్ధతి కాదన్నారు మాలల కోపాగ్నికి టిడిపి, బిజెపి పార్టీలు గురికాక తప్పదని హెచ్చరించారు భారతదేశంలో ఉండే ఎస్సీలు ఒక కులం క్లాజ్ వన్ లో ఉన్నటువంటి ఎస్సీ జాబితా కులాల్లో ఎక్కువ తక్కువ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి అధికారం లేదు అని అత్యంత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్పష్టంగా తీర్పు తెలియజేసింది, గతంలో ఇచ్చినటువంటి అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పరిగణలోనికి తీసుకోకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం అత్యవసరంగా కమిటీలు వేసి మాల మాదిగలను కానీ మిగతా 59 ఉపకులాలు కానీ దేశంలో ఉండే 1126 ఉపకులాలు కానీ ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పుడెప్పుడం భారత రాజ్యాంగ విరుద్ధమని తెలియజేస్తు న్నానన్నారు ఇందులో జైభీమ్ మాల మహాసేన కార్యకర్తలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరిశుభ్రతపై నిర్లక్ష్యమేలా

### చిట్వేలు తాసిల్దార్ కార్యాలయ వెనక ప్రాంతం దట్టమైన కంపచెట్లతో ఉన్నప్పటికీ స్పందించని అధికారులు



చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల పరిపాలన వ్యవస్థకు కేంద్ర బిందువు తాసిల్దార్ కార్యాలయము ఈ కార్యాలయం అయినా అక్కడ పనిచేసే సిబ్బందికి అత్యంత పవిత్రమైన దేవాలయము లాంటిది హనీ చిట్వేలి తాసిల్దారి కార్యాలయంలో పనిచేసే వ్యక్తులకు కనీసం కార్యాలయ పరిసరాలు అయినా సరే పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనేటటువంటి విషయం తెలియక పోవడం బాధాకరమని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా రికార్డులు నిర్వహణ భద్రపరిచిన ఆ గది చుట్టూ ఈ కంప చెట్లు ఉండడం ప్రజలకు ఒకింత ఆందోళన కలిగిస్తుంది తక్షణమే ఉన్నతాధికారులైన స్పందించి చిట్వేలి తాసిల్దార్ కార్యాలయ అధికారులకు ఆదేశాలు జారీ చేసి కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేస్తే బాగుంటుందని సమాజ సేవకులు ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

## గంగా గౌరీ సమేత అగస్త్యేశ్వర స్వామి కళ్యాణం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు స్థానిక పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా ఉదయం రుద్ర హోమం, సాయంత్రం శివ పార్వతుల కళ్యాణం, ఆరుద్ర నక్షత్రం రోజున మృత్యుంజయ హోమం మరియు ఆషాఢ మాస చివరి శుక్రవారం ఒకేసారి రావడంతో ప్రాతః కాలం నుండే స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, అమ్మవారికి విశేష అలంకారము, గోపూజ, గణపతి, నవగ్రహ, మృత్యుంజయ, రుద్ర మహా హోమములు నిర్వహించారు. సాయంత్రం లోక కళ్యాణార్థం గంగా గౌరీ సమేత అగస్త్యేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అండ్ సహాయ కమీషనర్ శంకర బాలాజీ, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పట్టణంలోని విజయకుమార్ కూడలి టిబి సెంటర్ నందు ప్రజల సమక్షంలో శుక్రవారం జనసేన పార్టీ 4వ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ గురించి ప్రజలకు వివరించి సభ్యత్వాలు చేశారు. ప్రజలు కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విరివిగా పాల్గొని జనసేన పార్టీ సభ్యత్వం పట్ల ఎంతో ఆసక్తి చూపించి సభ్యత్వం చేసుకుని విజయవంత%శీ% చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జనసైనికులు ప్రసాద్ రామాజి, పత్తి శివా కళ్యాణ రెడ్డి, జీలన్ బాషా, సంజీవ రాయుడు, లక్షుమయ్య, షోయబ్ అహ్మద్, నరేంద్ర, రామారావు, విజయ్ కళ్యాణ్, సుధీర్, మురళి, లక్ష్మణ్ సింగ్, మరియ రంగస్వామి జనసేన కార్యకర్తలు మెగా అభిమానులు పాల్గొన్నారు.

## అంధకారంలో ఆదరణ షెల్టర్

### కరెంట్ లేక అవస్థలు పడుతున్న వృద్ధులు అధికారులు స్పందించి విద్యుత్ ఇవ్వాలి



కడప రిమ్స్, మేజర్‌న్యూస్: నగరం లోని పాత రిమ్స్ లో ఉన్న ఆదరణ షెల్టర్ లో విద్యుత్ సరఫరా లేక అందులో ఉన్న వృద్ధులు అవస్థలు పడుతున్నారని ఆ షెల్టర్ నిర్వాహకులు ఎన్ జీ ఓ సి హెచ్ విజయ బాబు వాపోయారు గత 5 నెలల క్రితం మునిసిపల్ కమీషనర్ సహకారం తో పాత బిల్డింగ్ నుంచి పక్కన ఉన్న మరో పాత బిల్డింగ్ లో కి షెల్టర్ ను మార్చడం జరిగిందని ఆయన అన్నారు అయితే అదే ప్రాంగణంలో ఉన్న 108 కు సంబంధించిన విద్యుత్ బిల్లును కూడా తమ పైనే వేస్తుండంతో లోక్ అదాలత్ జడ్జీ సహకారం తో పాత బిల్డింగ్ లో ఉన్నప్పుడు విద్యుత్ మీటర్ ను సెపరేట్ గా ఏర్పాటు చేయాలని ఆదేశించారు అయినప్పటికీ ఇంతవరకు విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయక పోవడంతో పదే పదే విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందిని చెప్పారు తమ సమీపంలో అనేక స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయని వాటికి కూడా విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తంచేశారు కావున కలెక్టర్ స్పందించి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు అంతే కాకుండా తమ ఆదరణ షెల్టర్ కు సెపరేట్ విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

## ఎస్ ఆర్ ఐ టి కళాశాల లో మెగా ఓరియెంటేషన్ ప్రోగ్రాం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ కళాశాల నందు శుక్రవారం నూతనంగా ప్రవేశం పొందిన డిప్లొమా, ఇంజనీరింగ్ మరియు లేటరల్ ఎంట్రీ విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఇన్స్పిరేషనల్ స్పీకర్ నాగప్రసాద్ విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాల నందు 860 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశం పొందటం ఆనందకరమన్నారు. 2009లో స్వల్ప సంఖ్యలో ప్రారంభమయిన కళాశాల 2016 నుండి నిరంతర అభివృద్ధి చెందుతూ నేడు 2000 మంది విద్యార్థులతో కొనసాగుతున్నా మని వివరించారు. కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, ఈ దశలో మనం తీసికొనే నిర్ణయాలను బట్టి భవిష్యత్ నిర్ణయించుడుతుందని అన్నారు. కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ మరియు భాద్యతలు అలవర్చుకొని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్య అతిథి నాగప్రసాద్ మాట్లాడుతూ మన ఏకైక లక్ష్యం గమ్యన్ని చేరుకోవడమని, సమయపాలన పాటిస్తూ సమయాన్ని వృథా చేయకుండా పెట్టుబడిగా వినియోగించుకోవాలని జీవితంలో ప్రేరణ అనేది ప్రతి ఒక్కరికి అవసరం అని అన్నారు. సమస్యలను మరియు విజయాలను ఒకే ఉద్దేశ్యంతో ఎదుర్కుంటూ ఎల్లపుడు మరియు అన్న విధ్యాలుగా మంచి చేయడం, ముఖ్యమైన విషయాలను గుర్తుపెట్టు కోవాలని అన్నారు, కళాశాల వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి విధ్యార్థులకు శుభాకాంక్షలు తెలయజేశారు. అనంతరం ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.